**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 72 మంగళవారం, జూన్ 11, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8





**స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కూడా.. పొద్దున్నే లేచి ఈనాడు పేపర్ చూసేవాడు.. మీలాగా సాక్షి చూసేవాడు కాదు...**

**అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత చివరి స్పీచ్‌లో జగన్ ప్రజల్నే నిందించారు. పథకాలు తీసుకుని కూడా ఓట్లేయలేదన్నారు. అంటే జగన్ ఇప్పటికీ తన తప్పుల్ని అంగీకరించడానికి సిద్ధంగా లేనట్లేనా ?**

**ఓటమి కి గల కారణాలు?...పార్టీ నాయకులే... జగన్ ని కలవకుండా..ఏక ధోరణి చేసిన నాయకులు ఎవరు....?**

**జనాన్ని నిందిస్తే ఎలా జగన్ రెడ్డి..**


అన్నమయ్య జిల్లా ఇన్చార్జి
న్యూస్ రిపోర్టర్ జూన్ 10 జన సముద్రం న్యూస్


### ఆంధ్ర రాష్ట్ర వైఎస్సార్ సీపీ నాయకులారా..??

మొన్నటి ఎన్నికల ఫలితాల్లో YSRCP ఘోరమైన ఫలితాన్ని చవిచూసిన విషయం అందరికీ తెలుసు. 2019లో ఆ స్థాయిలో గెలుపు ఉంటుందని బహుశా అప్పటికి వైఎస్సార్సీపీ అనుకుని ఉండదు. ఈ సారి ఇంత దారుణమైన పరాభవం ఉంటుందని ఊహించి ఉండరు. అందుకే దీనిని ఆ పార్టీ నాయకులు అంత తేలిగ్గా తీసుకోలేకపోతున్నారు. ముఖ్యంగా పార్టీ అధ్యక్షుడు జగన్ మోహనరెడ్డి.

### 2019 ఎన్నికలకు ముందు మనకు ప్రత్యేక హెూదా.. రాలేదా...

మన పోలవరం కంప్లీట్ అవ్వలేదా.. అయ్యయ్యో.. అన్నట్లుగా అభినయించి మరీ ఆయనో ఇంటర్వ్యూ ఇచ్చారు. ఇప్పుడు అదే టోన్ ఇంత దారుణమైన ఫలితాలు వచ్చాయా.. కోటి కుటుంబాలకు డబ్బులిచ్చామా అయినా ఓట్లేయలేదా అయ్యయ్యో అనుకోవాలి మరి.. మొన్న వైసీపీ అధినేత పావుగంట ప్రెస్‌మీట్ చూస్తే అలాగే అనిపించింది. ఇంత మందికి అంత చేస్తే.. ఎందుకు పోయింది అని జగన్ ..నిజంగానే ఆశ్చర్యపోయారు. ఆయన ఆశ్చర్యంలో కూడా నిజం ఉంది. ఎందుకంటే ఫలితాలు వచ్చే వరకూ తాను ఓడిపోతానని జగన్ అనుకోలేదు. ఇంత దారుణ ఓటమి కాదు మామూలుగా కూడా ఓడను.. తనకు 150 వస్తాయి అనే అనుకున్నారు. ఎందుకో చెప్తాను చూడండి.

### కళ్ళకు పొర్ల కమ్మి.. గెలుపు భ్రమల్లో జగన్..

జనమే జగన్.. జగనే జనం .. ఎక్కడ చూసినా ఈ స్థాయి ఎలివేషన్లే. కానీ లాస్ట్ ఐదేళ్లలో ఆయన జనంలో ఉన్నాడా.. ? లేదు. సిద్ధం చివర్లో చేసిన యుద్ధం తప్ప.. కనీసం కాలు కింద పెట్టి నడిచింది లేదు. తాడేపల్లి దాటి వచ్చింది లేదు. సరే ఆయన లేడు.. జనంతో కలిసి ఉన్నవాళ్లు ఎవరు ఆయనతో ఉన్నారు.. ఏ ప్రజాప్రతినిధితో అయినా నేరుగా మాట్లాడారా... గ్రౌండ్‌లో సిచ్యువేషన్ తెలుసుకున్నారా.. ఇవన్నీ చేయకుండా జనాలతో కనెక్షన్ లేకుండా నా వెంట జనం ఉన్నారనే హెల్యూజినేషన్ లో ఉండిపోయారు.

### ఆ పరిస్థితి ఎందుకంటే..!

### అముగ్గురు నేతల కోటరీతో మొదటికే మోసం..

జగన్ కు ముక్కు.. చెవులు... నోరు అని ముగ్గరుంటారు... రాష్ట్రంలో పరిస్థితి ఏంటో స్మెల్ చూసి చెప్పడానికి సుబ్బారెడ్డి, ఎక్కడెక్కడ ఏం జరుగుతుందో వినడానికి విజయసాయిరెడ్డి, తాను అనుకుంది.. లీడర్లకు చేరవేయడానికి సజ్జల రామకృష్ణారెడ్డి ముక్కు, చెవులు, నోరు రోల్స్ వీళ్లవి. సరే వీళ్లలో ఎవరైనా ప్రజా నాయకులా.. ఎలక్షన్‌లో గెలిచారా.. ఎక్కడా గెలవని వీళ్లు చెబితే భారీ మెజార్టీలతో గెలిచిన ప్రజాప్రతినిధులు వినాల్సిన పరిస్థితి. ఇక వీళ్లు కాకుండా చెవిరెడ్డి, మిధున్ రెడ్డి అనే ఫీడ్‌బ్యాక్ టీమ్. వీళ్లు జగన్ కు ఏం జరుగుతుందో చెప్తారు. కానీ అంతకంటే ముందే ఆ ఫీడ్‌బ్యాక్ కు ఓ


(మిగతా 2వ పేజీలో)


## మోదీ 3.0 : కేంద్ర మంత్రులకు శాఖల కేటాయింపు



ఢిల్లీ : కేంద్ర కేబినెట్ సమావేశం ముగిసింది. ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో ప్రధాన మంత్రి కేంద్రమంత్రులకు శాఖలను కేటాయించారు. ఆవాస్ యోజన పథకం కింద గ్రామీణ, పట్టణాల్లో 3కోట్ల గృహాలు నిర్మించేలా కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది.

### ఇక కేంద్ర మంత్రులకు కేటాయించిన శాఖలు ఇలా ఉన్నాయి

అమిత్ షా : కేంద్ర హెూం శాఖ, నిర్మల సీతారామన్ : ఆర్థిక శాఖ, జయశంకర్ – విదేశాంగ శాఖ, రాజ్ నాథ్ సింగ్ :రక్షణ శాఖ, మనోహర్ లాల్ కట్టర్ : పట్టణ అభివృద్ధి శాఖ, శివరాజ్ సింగ్ చౌహాన్ : వ్యవసాయ శాఖ మంత్రి , పంచాయతీరాజ్ శాఖ, సీఆర్ పాటిల్ : జలశక్తి, పీయూష్ గోయల్ : వాణిజ్య శాఖ మంత్రి, అశ్విని వైష్ణవ్ : సమాచార శాఖ మంత్రి, ధర్మేంద్ర ప్రధాన్ : మానవ వనరులు అభివృద్ధి శాఖ, గజేంద్ర సింగ్ శేకావత్ : టూరిజం, సాంస్కృతిక శాఖ, జేపీ నడ్డా : వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, జితిన్ రాం మాంజీ : సూక్ష్మ చిన్న మధ్యతరహ పరిశ్రమల శాఖ మంత్రి, అన్నపూర్ణ దేవి : మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి, భూపేంద్ర యాదవ్ : అటవీ, పర్యావరణ శాఖ, కిరణ్ రిజిజు : పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి, చిరాగ్ పాశ్వాన్: క్రీడా శాఖ మంత్రి, కుమారస్వామి : భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి , సర్బానంద్ సోనోవాల్ : షిప్పింగ్ శాఖ మంత్రి, జ్యోతి ఆదిత్య సింధియా: టెలికాం, ఈశాన్య రాష్ట్రాల శాఖ, ప్రహ్లాద జోషి : రెన్యూవబుల్ ఎనర్జీ, రవణీత్ సింగ్ బిట్టు : మైనార్టీ శాఖ సహాయ మంత్రి, హర్ష మల్హోత్ర – రోడ్లు జాతీయ రహదారుల శాఖ సహాయ మంత్రి, సురేష్ గోపి : టూరిజం సహాయ శాఖ మంత్రి

### తెలుగు రాష్ట్రాల కేంద్ర మంత్రులకు కేటాయించిన శాఖలు ఇవే

కిషన్ రెడ్డి : కేంద్ర గనుల శాఖ మంత్రి, బండి సంజయ్ : హెూంశాఖ సహాయ మంత్రి, రామ్మోహన్ నాయుడు : కేంద్ర పౌర విమానాయన శాఖ మంత్రి, శ్రీనివాస్ వర్మ : ఉక్కు, భారీ పరిశ్రమలు శాఖ సహాయ మంత్రి, పెమ్మసాని చంద్రశేఖర్ : గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ సహాయ శాఖ మంత్రి

### ప్రాధన్యాత కలిగిన శాఖపై కిషన్ రెడ్డి పట్టు

మరోవైపు తెలుగు రాష్ట్రాలకు ఏ శాఖలు దక్కుతున్నాయనే అంశంపై ఆసక్తికర చర్చ మొదలైంది. ఏపీ, తెలంగాణలకు రెండు కేబినెట్, మూడు సహాయమంత్రి పదవులు దక్కనున్నాయి. అయితే తెలంగాణ నుంచి గతంలో కిషన్ రెడ్డికి ప్రధాని మోదీ టూరిజం శాఖ అప్పగించాగా.. ఈ సారి మాత్రం ఈసారి ప్రాధాన్యత కలిగిన శాఖను కిషన్ రెడ్డి ఆశిస్తున్నారు.



## రుణమాఫీ 'లెక్క' తీయండి!

### రైతుల జాబితా, రుణాల వివరాలు సిద్ధం చేయండి.. అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం

హైదరాబాద్: రాష్ట్రంలో రైతుల పంట రుణాలు మాఫీ చేయడానికి అవసరమైన లెక్క అంతా సిద్ధం చేయాలని, స్పష్ట మైన ప్రణాళికతో ముందుకు రావాలని అధికారులను ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మాఫీకి సంబం ధించి విధివిధానాలను రూపొందించాలని సూచించారు. ఆగస్టు 15వ తేదీలోగా రుణమాఫీ చేసి తీరాల్సిందేనని పేర్కొ న్నారు. పంట రుణాల మాఫీ, ఇతర అంశాలపై వ్యవసాయ, సహకారశాఖ అధికారులతో రేవంత్ సోమవారం సమీక్ష నిర్వహించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ అమలుకోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశి ంచారు. రూ.2 లక్షల వరకు రుణాలు ఉన్న రైతుల జాబితాను సిద్ధం చేయాలన్నారు. బ్యాంకర్ల నుంచి పూర్తిస్థాయిలో రైతుల వివరాలను సేకరించి, అర్హులను గుర్తించాలని సూచించారు. కటాఫ్ డేట్ విషయంలో సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బ్యాంకుల నుంచే కాకుండా, పీఏసీఎస్‌ల నుంచి పంట రుణాలు తీసుకున్న రైతుల వివరాలు కూడా అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను సీఎం ఆదేశించారు. రూ.2 లక్షల వరకు రుణాల మాఫీకి సంబంధించిన డేటా, అవసరమైన నిధుల అంచనాలను సిద్ధం చేయాలని సూచించారు. రుణమాఫీకి సంబంధించి విధివిధానాలను రూపొందించి, స్పష్టమైన ప్రణాళికతో ముందుకు రావాలన్నారు.

# జగన్మోహన్‌రెడ్డి...!! ఆంధ్ర రాష్ట్ర ప్రజలను, నిందించడం నీ భ్రమ!

ఫిల్టర్ పడుతుంది. అది ఎవ్వరూ అన్నది ఇక్కడ చెప్పలేం కానీ ఆ ఫిల్టర్ లోనుంచి వెళ్లిన ఇన్ ఫర్మేషన్ మాత్రమే జగన్ కు చేరుతుంది. దాన్నే ఆయన నమ్మారు...!?

**నిండా ముంచిన ఐ ప్యాక్..!!**

ఇక రెండో వింగ్ ఐపాక్. వీళ్లను కూడా జగన్ బాగానే నమ్మారు అనుకోవాలి. 2019లో కులాల వారీగా లెక్కలతో ఎక్కడెక్కడ ఎవరూ ఇన్ ఫ్లుయెన్సల్ అని చెప్పి.. మీతో సీట్లు ఇప్పించారు . అవి వర్కవుట్ అయ్యాయి. ఇప్పుడూ అదే అంటే.. కుదరదుగా.. నాయకుడికి సొంతంగా విశ్లేషించుకునే సామర్థ్యం ఉండాలి.

పరిపాలనలో అయినా .. రాజకీయంలో అయినా లాజికల్, టాక్టికల్, ప్రాక్టికల్ మూడు విధానాలుంటాయి. మీ మీద, మీ ప్రభుత్వం మీద ఉన్న ప్రజా వ్యతిరేకతను.. తగ్గించడానికి అభ్యర్థులను మార్చండి అని IPAC చెబితే 90 మందిని మార్చేశారు. వ్యతిరేకత మీ మీద ఉంటే.. ఎమ్మెల్యేలను మారిస్తే.. వ్యతిరేకత ఎలా పోతుంది...? ఇంత చిన్న లాజిక్ ఎందుకు మిస్ అయ్యారు మీరు...? ఓ పక్క మిమ్మల్ని చూసి ఓటేయండి అన్నారు. ఇంకో పక్క ఎమ్మెల్యేలను మార్చేశారు. అర్థం ఉందా ఇందులో...? టాక్టికల్ గా కులాల ప్రకారం సీట్లు ఇస్తే.. గెలిచేస్తామనే మీ లెక్క కూడా తప్పు. ఆ కులాలకు మీ దగ్గర సరైన ప్రాధాన్యం ఉంటే ఓట్లేస్తారు. అంతే కానీ బొమ్మలుగా నిలబెడితే కాదు కదా.. మీ పార్టీలో వేరే కులం నాయకులకు ఎక్కడైనా ప్రాధాన్యం ఉందా.. పార్లమెంటరీ పార్టీ, లోక్ సభ ఫ్లోర్ లీడర్, పార్టీలో టాప్ లీడర్లు అంతా ఎవ్వరు.. మరి పెత్తనం లేకుండా పదవి ఇస్తే ఓట్లు వేసేంత అమాయకులా జనం...

**వాస్తవ పరిస్థితి అంచనా వేయడంలో విఫలం..!!**

చివరది ప్రాక్టికాలిటీ. కోటి కుటుంబాలకు పథకాలు ఇచ్చాను కాబట్టి ఇంటి మూడు ఓట్లు చొప్పన 3 కోట్లు ఓట్లు నాకే వేస్తారు అనుకోవడం అమాయకత్వం కదా.. ఏమి అప్ప జగన్ రెడ్డి ..!? పులివెందులా నీ పార్టీ వ్యక్తి ఎదురు తిరిగినప్పుడు కూడా తెలుసుకోలేకపోయావే...! జగన్ రెడ్డి..!! అలా అనుకోవడమే కాదు.. పైగా ప్రెస్‌మీట్ పెట్టి మరీ చెబుతున్నారు. ఇలా చేశారు ఏంటి అని.. కోటి కుటుంబాల లెక్క చెప్తా చూడండి. కోటి కుటుంబాల్లో మీ పార్టీవి సగం.. అవతలి వాళ్లవి సగం ఉంటాయి. లేదా మీవి 60 లక్షలు ఉంటే వాళ్లవి 40 లక్షలు ఉన్నాయి. మీరు ఏం చేసినా ఈ 40 లక్షలను మీ వైపు తీసుకురాలేరు. ఇప్పుడు తెలుగు దేశం ప్రభుత్వం కూడా ఎన్ని పథకాలు ఇచ్చినా మీకు ఓట్లు వేసే కుటుంబాలను వాళ్ల వైపు తీసుకెళ్లలేరు. ఓడిపోయినా కూడా మీకు 40శాతం ఓట్లు వచ్చినట్లే.. తెలుగుదేశానికి కూడా 2019లో 40శాతం వచ్చాయి. అవి అంత తేలిగ్గా మారవ్. ముఖ్యంగా తెలుగుదేశం ఓట్లు అస్సలు మారవు. ఇంకా చెప్పాలంటే ఓ పార్టీగా.. తెలుగుదేశం వైఎస్సార్సీపీ కన్నా పెద్దది. ఈ దేశంలో అత్యధిక మంది కార్యకర్తల బలం ఉన్న ప్రాంతీయ పార్టీ అది. ప్రతి ఊరిలో పార్టీలు, వర్గాలుగా విడిపోయిన చోట మనం ఇన్ ఫ్లూయెన్స్ చేయలేరు. చిన్న గ్రామాల్లో అయితే వందల్లో, చిన్న పట్టణాల్లో వేలల్లో డిఫరెన్స్ ఉంటుంది అంతే. ఈ విషయం తెలియడమే ప్రాక్టికాలిటీ. దీనిని మీ పక్కనున్న వాళ్లు చెప్పలేదా.. కోటి మందికి ఇచ్చాం కాబట్టి కనీసం 70శాతం ఓట్లు వేస్తారనే హెల్యూజినేషన్ లోనే మిమ్మల్ని ఉంచారా... లేక మీరే ఉన్నారా...

ఎప్పుడైనా అధికారాన్ని డిసైడ్ చేసేది.. పార్టీ ఓటర్లు కాదు. మీరు చెప్పిన కోటి కుటుంబాలే కాకుండా ఇంకో 20లక్షల కుటుంబాలు కూడా ఉన్నాయి. ఏ పార్టీకి చెందని.. రాష్ట్రంలో ఏం జరిగిందో చూసి.. ఓట్లు వేద్దామనుకునే వాళ్లు ఉంటారు. వాళ్లు మాత్రమే డిసైడ్ చేస్తారు. 2019లో మీకైనా.. 2024లో కూటమికైనా ఓట్లేసింది వాళ్లే...

**ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై కనీస ఫీడ్ బ్యాక్ తీసుకోలేకపోయారా... ?**

ఇవే కాదు.. అసలు మీరు సరిగ్గా తెలుసుకుంటే చాలా విషయాలు తెలిసేవి.. కార్యకర్తలకు టైమ్ ఇవ్వడం లేదని,.. కనీసం నాయకులకు అపాయింట్మెంట్లు లేవనే ఆవేదన మీ చెవులకు వినిపించలేదా. రాష్ట్రంలో ఏకపక్షంగా జరుగుతున్న వ్యవహారాలపై, పోలీసులు బిహేవ్ చేసిన తీరుపై జనాలు మాట్లాడుకుంటూనే ఉన్నారు. నర్సీపట్నం డాక్టర్ సుధాకర్ కు ఏ గతి పట్టిందన్న దానిపై.. దళితుడిని చంపి డోర్ డెలివరీ చేస్తే.. పార్టీ అతన్ని ఎలా ట్రీట్ చేసిందన్న దానిపై, దళిత యువకుడికి పోలీసులే గుండు కొట్టడంపై.. చంద్రబాబు ర్యాలీలపై రాళ్లు వేయడంపై,.. పవన్ కల్యాన్ పై నోటికొచ్చినట్లు పేట్రేగిపోవడంపై.. ప్రజా ప్రతినిధులను








కొట్టడంపై... ఈ అప్పులు రాష్ట్రాన్నే కొంప ముంచుతాయేమో అన్న భయాలపై, ప్రభుత్వ ఉద్యోగులను చులకన చూడటంపై.. టీచర్లను.. అంగన్వాడీలను అడ్డుకోవడంపై.. అడ్డంగా అమ్ముతున్న మీ బినామీల మద్యంపై, నిజంగానే స్మశానంలా మార్చిన అమరావతిపై, ఆ రైతుల కన్నీళ్లపై.., లాండ్ టైటిలింగ్ యాక్ట్ పై, మనుషులందరూ అసహ్యించుకునే మీ మంత్రుల మాటలపై, మీ ఇంట్లో జరిగిన హత్యపై.. దానిని మీరు కవర్ చేస్తున్నారనే ఓ చర్చపై, అభిప్రాయంపై.. సొంత కుటుంబాన్నే దూరం చేయడంపై....ఇలా చెప్పుకుంటూ పోతే.. చాంతాడంత లిస్టు ఉంది. వీటన్నింటిపైనా చర్చ జరిగింది. కానీ వాటిని మీ సొంత చెవులు, కళ్లు ద్వారా పరిశీలిస్తే తెలిసేది. వేరే వాళ్లపై ఆధారపడితే.. మొన్న ప్రెస్‌మీట్‌లో ఆశ్చర్యపోయినట్లే ఆశ్చర్యపోవాల్సి వస్తుంది.

**మారితేనే మంచి రోజులు..!**

ఫైనల్‌గా అన్నింటికంటే అసలు కారణం తెలుసా.. ఎవ్వరికీ సమాధానం చెప్పని .. ఎవ్వరి మాటా వినని మీ ధోరణిపై కూడా ప్రజలు తీర్పిచ్చారు. ఎక్కడైతే.. ప్రజల గురించి కామెంట్ చేసి.. దాని గురించి అడిగే అవకాశం ప్రెస్‌లో ఎవరికీ ఇవ్వకుండా లేచి వెళ్లిపోయారు చూశారా.. ఆ ధోరణిపైనే ప్రజలు సమాధానం ఇచ్చారు. నేను ఇచ్చాను మీరు నాకు ఓట్లేయాలి.. నేను ప్రభువును మీరు నాకు రుణపడి ఉన్నారు అనే మాటలపైనే తీర్పిచ్చారు. అదే ప్రెస్ మీట్‌లో ఆగి ఇంకో పది నిమిషాలు ఫేస్ చేసి ఉంటే.. మీకు ఎందుకు ఓట్లేయలేదో అక్కడే తెలిసేది.

సరే.. జరిగింది మార్చలేరు జగన్ .. కనీసం ఇప్పటికైనా మీ ధోరణి అయినా మార్చండి. సొంతంగా పార్టీ పెట్టి.. స్వయంగా సీఎంగా ఎదిగిన నేత మీరు. కేంద్ర స్థాయిలో ఉన్న అణచివేతలను ఎదుర్కొన్న ఫైటర్ . 2014 ఓటమిని కూడా ఇలాగే ఎదుర్కొన్నారు. రాజకీయాల్లో ఇవన్నీ సహజం. చంద్రబాబు కూడా మూడుసార్లు ఓడిపోయారు. మళ్లీ లేచారు. మీకూ చాన్స్ వస్తుంది. అందుకు ఏం చేయాలో చూడండి. జనాలని నిందిస్తే.. మాత్రం ఫలితం ఉండదు....

**విశ్లేషకుల ...మాటల్లో... నిజాన్ని చెప్పడం..**



# త్వరలోనే విద్యా కమిషన్

**రాష్ట్రంలో విద్యారంగ సమస్యలకు సత్వర పరిష్కారం: సీఎం రేవంత్**

**టెన్త్‌లో పది జీపీఏ వచ్చిన విద్యార్థులకు ఇంటర్‌లో ఉచితంగా అడ్మిషన్లు**

**ప్రభుత్వ స్కూళ్లలో సెమీ రెసిడెన్షియల్ విధానం అందుబాటులోకి..**

**రూ.2 వేల కోట్లతో పాఠశాల భవనాలకు మరమ్మతులు**

**రాష్ట్రంలో వ్యవసాయ కమిషన్ కూడా ఏర్పాటు చేస్తామని వెల్లడి**

హైదరాబాద్: రాష్ట్రంలో విద్యా రంగ సమస్యలను ఎప్పటికప్పుడు పరిశీలించి, పరిష్కరించేందుకు త్వరలోనే విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేయనున్నామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి తెలిపారు. పాఠశాలల్లో సెమీ రెసిడెన్షియల్ విధానాన్ని అందుబాటులోకి తెస్తామని చెప్పా రు. టెన్త్‌లో పదికి పది జీపీఏ వచ్చిన విద్యార్థుల కు ఇంటర్‌లో ఫీజుల్లేకుండా అడ్మిషన్లు కల్పించేందుకు చర్యలు చేపడతామన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో వందేమాతరం ఫౌండేషన్ నేతృత్వంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం జరిగింది. సీఎం రేవంత్ ముఖ్య అతిథిగా హాజరై.. టెన్త్‌లో పది జీపీఏ సాధించిన విద్యార్థులకు వందేమాతరం ఫౌండేషన్ తరపున ప్రతిభా పురస్కారాలు అందించారు. అనంతరం రేవంత్ మాట్లాడారు. మౌలిక వసతులు తక్కువగా ఉన్నా.. కార్పొరేట్ స్కూళ్లతో ప్రభుత్వ స్కూళ్ల విద్యార్థులు పోటీపడటం అభినందనీయమని చెప్పారు. ఇప్పుడున్న సివిల్ సర్వీస్ అధికారుల్లో చాలా మంది ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారేనని.. తనతోపాటు ప్రముఖ రాజకీయ నాయకులు కూడా సర్కారీ స్కూల్లోనే చదివామని రేవంత్ చెప్పారు.

**విద్యార్థులు లేరని స్కూళ్లు మూసేయబోం..**

రాష్ట్రంలో ప్రతీ గ్రామం, తండాకు విద్యను తీసుకెళ్లాలన్నదే తమ లక్ష్యమని, అందుకోసమే మెగా డీఎస్సీ నిర్వహించబోతున్నామని రేవంత్ చెప్పారు. విద్యార్థులు లేరంటూ స్కూళ్లు మూసేసే పరిస్థితి ఉండబోదని పేర్కొన్నారు. శిథిలావస్థలో ఉన్న సర్కారీ స్కూల్ భవనాల మరమ్మతుల కోసం రూ.2 వేల కోట్లు వెచ్చించనున్నట్టు చెప్పారు. రెసిడెన్షియల్ పాఠశాలలతో తల్లిదండ్రులకు, పిల్లలకు మధ్య సంబంధాలు బలహీనపడుతున్నాయని ఒక స్టడీ రిపోర్ట్ వచ్చిందన్నారు. ఈ క్రమంలో ప్రతీ ప్రభుత్వ పాఠశాలలో ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్ ఇస్తూ.. సెమీ రెసిడెన్షియల్‌గా మార్చాలన్న ఆలోచన చేస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వ స్కూళ్ల నిర్వహణ బాధ్యతను అమ్మ ఆదర్శ కమిటీలకే ఇస్తున్నామన్నారు. సరికొత్త రీతిలో బడిబాట చేపట్టి స్కూళ్లలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని సూచించారు. విద్య మీద వెచ్చించేది ఖర్చు కాదని, పెట్టుబడి అని పేర్కొన్నారు. టెన్త్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులు ఇంటర్‌లోనూ మంచి ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, పాఠశాల విద్య కమిషనర్ దేవసేన, ఆర్టీసీ ఎండీ సజ్జనార్, యశోద ఫౌండేషన్ చైర్మన్ రవీందర్‌రావు, వందేమాతరం ఫౌండేషన్ అధ్యక్షుడు టి.రవీందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.




# బీజేపీ కొత్త అధ్యక్షుడు ఎవరు?

న్యూఢిల్లీ: బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డాను కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకోవడంతో తదుపరి పార్టీ అధ్యక్షుడు ఎవరన్న దానిపై జోరుగా చర్చ నడుస్తున్నది. మహారాష్ట్ర మాజీ మంత్రి, బీజేపీ జనరల్ సెక్రటరీ వినోద్ తావ్డే పేరు రేసులో ప్రధానంగా వినిస్తున్నది. బీఎల్ సంతోష్ తర్వాత పార్టీ జనరల్ సెక్రటరీల్లో అత్యంత ప్రభావవంతమైన నేతగా తావ్డేకు పేరున్నది. అలాగే తెలంగాణకు చెందిన కే లక్ష్మణ్ కూడా రేసులో ఉన్నారు. ప్రస్తుతం ఆయన పార్టీ ఓబీసీ మోర్చా చీఫ్‌గా వ్యవహరిస్తున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసిన అనుభవం ఆయనకు ఉన్నది. రేసులో సునీల్ బన్సల్ పేరు కూడా వినిపిస్తున్నది. ఆయన తెలంగాణ, బెంగాల్, ఒడిశా రాష్ట్రాల ఇన్‌చార్జిగా ఉన్నారు. ఎంపీ ఓం మాథుర్ కూడా అధ్యక్ష రేసులో ఉన్నారు. మరోవైపు, పార్టీ తొలి మహిళా అధ్యక్షురాలిగా కేంద్ర మాజీ మంత్రి స్మృతి ఇరానీ నియమితులయ్యే అవకాశమున్నట్టు వార్తలు వస్తున్నాయి.



**మోదీ3.0 ప్రమాణస్వీకారం.. రాష్ట్రపతి భవన్‌లోకి వచ్చింది పిల్లి**


న్యూఢిల్లీ: మోదీ మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసిన కార్యక్రమంలోకి వచ్చిన జంతువు చిరుతపులి కాదని కేవలం పిల్లి అని తేలింది. ఈ మేరకు ఢిల్లీ పోలీసులు సోమవారం(జూన్10) క్లారిటీ ఇచ్చారు. మంత్రుల ప్రమాణస్వీకారం సందర్భంగా వెనుకాల కారిడార్‌లో నడుస్తూ లైవ్ కెమెరాలకు చిక్కింది ఇళ్లలో తిరిగే పిల్లి అని పోలీసులు స్పష్టం చేశారు. ప్రమాణస్వీకారం సందర్భంగా రాష్ట్రపతి భవన్‌లోకి చిరుత పులి వచ్చిందని సోషల్ మీడియాలో వీడియో చక్కర్లు కొట్టింది. ఇది భద్రతా వైఫల్యమేనని నెటిజన్లు కామెంట్లు పెట్టారు. అయితే ఇవేవీ నిజం కావని ఢిల్లీ పోలీసులు తెలిపారు. అలాంటి రూమర్లను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు.

# గ్రూప్-1 ప్రిలిమ్స్‌కు తీవ్ర పోటీ

**గత రెండుసార్లు కంటే ఈసారి అత్యధికంగా అభ్యర్థుల హాజరు**

**ప్రశ్నపత్రం సులభంగా ఉండటంతో కటాఫ్ మార్కులపై ఉత్కంఠ**

హైదరాబాద్: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మూడో సారి నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలో తీవ్ర పోటీ నెలకొంది. గతంలో రెండుసార్లు నిర్వహించి రద్దు చేసిన ప్రిలిమ్స్‌తో పోలిస్తే ఈసారి అభ్యర్థుల సంఖ్య భారీగా పెరిగింది. ఈసారి పరీక్షకు 4.03 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా వారిలో 3.02 లక్షల మంది (74%) ప్రిలిమ్స్ రాసినట్లు కమిషన్ ప్రాథమికంగా వెల్లడించింది. దీనికితోడు ఈసారి ప్రశ్నపత్రం సులభంగా ఉండటంతో కటాఫ్ మార్కులపై అభ్యర్థుల్లో ఉత్కంఠ నెలకొంది. అన్ని కేటగిరీల్లో ప్రశ్నలు సులభతరం నుంచి మధ్య స్తంగా ఉన్నట్లు ఎక్కువ మంది అభిప్రాయపడ్డారు. కమిషన్ ప్రాథమిక 'కీ'విడుదల చేశాకే స్పష్టత కటాఫ్‌పై వస్తుందని నిపుణులు చెబుతున్నారు. అర్హతకు కనీసం 50 శాతానికి పైబడి మార్కులు రావాల్సిందేనని కొందరు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. రెండుసార్లు రద్దు కావడంతో..: వాస్తవానికి గ్రూప్%-%1 ఉద్యోగాల భర్తీకి 2022 ఏప్రిల్‌లో 503 ఉద్యోగాల భర్తీకి కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసింది. అదే ఏడాది అక్టోబర్‌లో ప్రిలిమ్స్ నిర్వహించి 1:50 నిష్పత్తిలో మెయిన్ పరీక్షలకు తేదీలు ప్రకటించింది. కానీ ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారం వెలుగు చూడటంతో ప్రిలిమ్స్‌ను కమిషన్ రద్దు చేసింది. ఆ తర్వాత గతేడాది జూన్‌లో రెండోసారి ప్రిలిమ్స్ నిర్వహించగా అందులో లోపాలు జరిగాయంటూ అభ్యర్థులు కోర్టుకెక్కారు. దీంతో కోర్టు ఆదేశంతో ప్రిలిమ్స్‌ను



కమిషన్‌రద్దు చేసింది. ఈ క్రమంలో రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు కావడం... కొత్తగా 60 గ్రూప్-1 పోస్టుల భర్తీకి అనుమతి ఇవ్వడంతో టీజీపీఎస్సీ మొత్తంగా 563 గ్రూప్-1 ఉద్యోగాల భర్తీకి ఈ ఏడాది ఫిబ్రవరిలో నోటిఫికేషన్ జారీ చేసింది. అలాగే గతంలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు దరఖాస్తును అప్‌డేట్ చేసుకొనే అవకాశం కల్పించడంతోపాటు కొత్తగా దరకాస్తు చేసుకొనే అవకాశం కల్పించింది. దీంతో కొత్తగా 23 వేల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఫలితంగా అభ్యర్థుల సంఖ్య 4.03 లక్షల చేరింది.

# మోదీ కేబినెట్ తొలి నిర్ణయం పీఎం ఆవాస్ యోజన కింద 3 కోట్ల ఇల్లు



నరేంద్ర మోదీ మూడోసారి భారత ప్రధానిగా జూన్ 9న ప్రమాణ స్వీకారం చేశారు. ఈ రోజు (జూన్ 10) మంత్రివర్గ సమావేశం జరిగింది. ఇందులో కొత్త మంత్రుల శాఖలను కూడా ప్రకటించారు. ఈ తరుణంలోనే పట్టణ, గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు సొంతింటి కలను నిజం చేయడానికి ఓ కీలక నిర్ణయం తీసుకున్నారు. నరేంద్ర మోదీ.. ఇతర కేంద్ర మంత్రుల మంత్రివర్గ సమావేశంలో పీఎం ఆవాస్ యోజన కింద ఏకంగా 3 కోట్ల ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సాయం అందించడానికి కేబినెట్ నిర్ణయం తీసుకుంది. దేశంలో సొంతింటి కలను నిజం చేసుకునే వారికి కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం ఓ గొప్ప వరం అనే చెప్పాలి. పేద ప్రజల సొంతింటి కలను నిజం చేయాలనే సదుద్దేశ్యంతో.. 2015-16 బడ్జెట్‌లో ప్రధానమంత్రి ఆవాస్ యోజనను ప్రకటించారు. అర్హత కలిగిన పేద ప్రజలు ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుంది. గడిచిన 10 సంవత్సరాల్లో పీఎం ఆవాస్ యోజన కింద 4.21 కోట్ల ఇల్లు పూర్తయినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇళ్ల నిర్మాణాలు మాత్రమే కాకుండా ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద మరుగుదొడ్లు, ఎల్‌పీజీ గ్యాస్ కనెక్షన్, విద్యుత్తు కనెక్షన్, కుళాయి (నల్లా) కనెక్షన్ వంటివి కూడా ఉన్నాయి. ఇవి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో అమలు చేయడం జరిగింది.

# టీపీసీసీకి త్వరలో కొత్త అధ్యక్షుడు!

**ఎంపికపై పార్టీ అధిష్ఠానం దృష్టి.. పరిశీలనలో ఉత్తమ్, భట్టి?**

**బీసీ నేత వైపే సీఎం రేవంత్ మొగ్గు!.. బడ్జెట్ తర్వాతే మంత్రివర్గ విస్తరణ?**



హైదరాబాద్, జూన్ 10 : టీపీసీసీకి త్వరలో కొత్త అధ్యక్షుడు రాబోతున్నారు. ఈ మేరకు అధిష్ఠానం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్టు తెలిసింది. మంత్రివర్గ విస్తరణ మాత్రం మరికొంత ఆలస్యం అయ్యే అవకాశం ఉన్నట్టు సమాచారం. బడ్జెట్ సమావేశాల తర్వాత మంత్రివర్గ విస్తరణకు అధిష్ఠానం సముఖత వ్యక్తం చేసినట్టు ఆ పార్టీ వర్గాల సమాచారం. సీఎం రేవంత్‌రెడ్డి తన రెండు రోజుల ఢిల్లీ పర్యటనలో పార్టీ పెద్దలతో పీసీసీకి కొత్త అధ్యక్షుడు, మంత్రివర్గ విస్తరణపై చర్చించారు. మంత్రివర్గ విస్తరణ కంటే పీసీసీ అధ్యక్షుడి నియామకంపైనే అధిష్ఠానం ప్రస్తుతం దృష్టి సారించడంతో ఇప్పట్లో మంత్రివర్గ విస్తరణ లేకపోవచ్చని పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ సాధించిన ఫలితాలపై పూర్తిస్థాయి సమీక్ష జరిపిన తర్వాత వాటి ఆధారంగా మంత్రివర్గ విస్తరణ ఉంటుందని, అధిష్ఠానం ఆ దిశగానే ఆలోచిస్తున్నట్టు సమాచారం.



## సాయి గణేష్ దేవాలయ పున నిర్మాణం పనులకు లక్ష రూపాయల విరాళం ఇచ్చిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

### మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ లో గల శ్రీ సాయి గణేష్ దేవాలయ పున: నిర్మాణం పనులకు గాను తన వంతు సహాయంగా 1,00,000/- ఒక లక్ష రూపాయలను విరాళంగా దేవాలయం కమిటీకి అందచేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి మాదాపూర్ డివిజన్ జూన్ 10 జనసముద్రం న్యూస్ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శ్రీ సాయి గణేష్ దేవాలయ పున: నిర్మాణం పనులకు గాను తన వంతు సహాయంగా 1,00,000/- లక్ష రూపాయలు ఇవ్వడం జరిగినది అని , ఆలయ నిర్మాణం లో నన్ను భాగస్వామ్య చేయడం చాలా సంతోషంగా ఉంది అని, అదృష్టం గా బావిస్తున్నాను, ఆలయ నిర్మాణము పనులు త్వరితగతిన చేపట్టాలని, తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలో ఉంటాయి అని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ , దేవాలయం కమిటీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, భార్గవ్ గౌడ్, రాంచందర్ మూర్తి,ఏడుకొండలు, హరి మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.







## తీన్మార్ మల్లన్నను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన బీబీనగర్ మండల కాంగ్రెస్ నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.10,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్:-ఉమ్మడి నల్గొండ,వరంగల్,ఖమ్మం గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో గెలుపొందిన తీన్మార్ మల్లన్నని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన బీబీనగర్ మండల కాంగ్రెస్ నాయకులు టంటం భార్గవ్ ఎంపిటిసి-3,బీబీనగర్ మండల మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పంజాల శ్రీనివాస్ గౌడ్ మరియు యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ ఉప్పలంచి శ్రీకాంత్,పంజాల సదానంద్ గౌడ్,సోమ శివ,కాసుల సాయి,పంజాల వేణు,పొట్ట శరత్.




## మండల కేంద్రంలో బడిబాట కార్యక్రమం

చౌడాపూర్ మండల ప్రతినిధి జూన్ 10/జనసముద్రం న్యూస్ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బడిబాట కార్యక్రమం లో భాగంగా మండల కేంద్రంలో సోమవారం నిర్వహించడం జరిగింది.బడిబయట ఉన్న పిల్లలందరూ పాఠశాలలో చేరాలని,విద్యార్థులందరికి పాఠశాలలో ఉచితంగా యూనిఫార్మ్,పుస్తకాలు,నోట్ పుస్తకాలు,మధ్యాహ్నం భోజనం వంటి సౌకర్యాలు కల్పిస్తారని జడ్పీటీసీ రాందాస్ నాయక్ అన్నారు.ఈ సందర్భంగా జడ్పీటీసీ రాందాస్ నాయక్,ప్రధానోపాధ్యాయులు తిమ్మయ్య నాయక్ మాట్లాడుతూ.....ప్రభుత్వ పాఠశాలలో నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉచిత పాఠ్య పుస్తకాలు,నోటు పుస్తకాలు,యూనిఫార్మ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఉన్నత పాఠశాలలో కూడా స్మార్ట్ క్లాస్ రూమ్ఏర్పాటు చేశారని,ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకుంటూ, విద్యార్థులను ఉన్నత తీరాలకు చేర్చాల్సిందిగా కోరడం జరిగినది.అన్ని పాఠశాలలో ఆట స్థలాలు కలవు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిమ్మయ్య నాయక్,మండల తహసీల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ లింగప్ప,ఎపీసీ చైర్మన్ కొత్త అలివేలు,మహిళా సమాఖ్య కార్యదర్శి సాయిలమ్మ,పాఠశాల ఉపాధ్యాయుల బృందం,విద్యార్థులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# మెడల్స్, మెడలో అలంకరణకు పరిమితం కారాదు

## డిగ్రీలతో - డిగ్నిటిని పెంపొందించుకోవాలి





జనసముద్రం జమ్మికుంట (టౌన్)న్యూస్ ప్రతినిధి: 10 జూన్ రాష్ట్రంలో జూన్ 12వ తేదీ నుండి పాఠశాలలు పునః ప్రారంభం కానున్నాయి .విద్యార్థులకు చదువు భారంగా కాకుండా భవిష్యత్తులో రాణించే అవకాశాలు ఉన్న సెంట్రల్ సిలబస్ పై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి.గురుకులాలు, స్పోర్ట్స్ స్కూల్ లలో కూడా ప్రవేశాలు ప్రారంభం కానున్నాయి. ప్రాథమిక స్థాయి నుండి ప్రతిభా సామర్థ్యం, నైపుణ్యాలను కలిగి ఉండాలి .ప్రాథమికోన్నత పాఠశాలల్లో క్రీడారంగంలో (స్పోర్ట్స్ - ఈవెంట్స్) పై ఎక్కువ శ్రద్ధ కనబ రచాలి .ఆటలు ఆహ్లాదాన్ని, ఉల్లాసాన్ని మనస్సు కి ప్రశాంతతని చేకూరుస్తాయి.ఉన్నత స్థాయి విద్యార్థులు పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించే కోర్సులను ఎంపిక చేసుకోవాలి.కృత్యాలు, ప్రయోగాలు, అన్వేషణల ద్వారా చదువు కొనసాగుతుంది. ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత స్థాయి విద్యార్థులు వారు సాధించిన మెడల్స్ (విజయాలు) అలంకరణకు పరిమితం కాకుండా ఉజ్వల భవిష్యత్తుకు రాజ మార్గం కావాలి.తల్లిదండ్రుల కళలను నెరవేర్చే దిశగా యువత అడుగులు వేయాలి. యువత పెడదారి పెట్టకుండా ఉండాలి. వారు సాధించిన డిగ్రీలు - డిగ్నిటి ని (హుందాతనాన్ని) పెంపొందిస్తాయి.32 డిగ్రీలు సంపాదించిన మహోన్నత వ్యక్తి, ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ని ఆదర్శంగా తీసుకుని నేటి యువతచదువుల్లో రాణించాలి.రాజ్యాంగం ద్వారా ఓటు ను ఇచ్చాడు. కానీ డప్పు ను మాత్రం ఇవ్వలేదు. ఓటు కు డప్పు కు ఉన్న తేడాను తల్లిదండ్రులు, యువత, మేధావి వర్గాలు గమనించాలి. మేము, మా డప్పులు లేకుండా పీనుగ (చావు) శవం లేవదు. గ్రామాలలో ఇంకా పాత సాంప్రదాయాలు, దురాచారాలు కొనసాగిస్తూ ఉండడం విశేషం.ఈ సాంప్రదాయానికి స్వస్తి పలికి నేటి యువత కొత్త పుంతలు వెతుక్కోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సామాజిక విశ్లేషకులు,మనో విజ్ఞాన శాస్త్ర నిపుణులు భావిస్తున్నారు. చదువు, సంస్కారం తో కూడిన నైపుణ్యాలను ప్రదర్శించే విధంగా తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సామాజిక విశ్లేషకులు, మేధావి వర్గాలు విద్యార్థి సంఘాలు, నాయకులు భావిస్తున్నారు.

# ప్రభుత్వ విద్యాలయాలు గ్రామ చైతన్యానికి దేవాలయాలు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 10 బడిబాట కార్యక్రమంలో భాగంగా జడ్పిహెచ్ఎస్ అమనగల్ మరియు ఎంపీపీ ఎస్ అమనగల్ పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు అమనగల్ పరిధిలోని గుండాల గడ్డ తండాలో బడిబాట కార్యక్రమము లో పాల్గొని విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల విశిష్టతను తెలుపునైనది. ఈ సందర్భంగా గుండాల గడ్డ తండా మాజీ సర్పంచ్ దస్మ హరి నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థిని, విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందని మన అమనగల్ పాఠశాలలో డిజిటల్ తరగతులు, కంప్యూటర్ ద్వారా విద్యాబోధన ల్యాబ్ మరియు గ్రంథాలయ సౌకర్యం ఉందని, తండా ప్రజలంతా కూడా తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపించకుండా ప్రభుత్వ పాఠశాలలకు పంపించి లక్షలాది డబ్బును ఆదా చేయవచ్చని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు గ్రామ చైతన్యానికి దేవాలయాల లాంటివని వాటిని పరిరక్షించకపోతే భవిష్యత్తులో విద్యార్థినీ, విద్యార్థు లు ఆగమయ్యే పరిస్థితి ఉందని, అందుకోసమే వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకొని ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించాలని పిలుపునిచ్చారు. నూతనంగా 15 మంది విద్యార్థులు విద్యార్థులు పాఠశాలలో చేరారు ఇంకా ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోతు సత్య శంకర్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బలాస్టి. రమేష్ ,భుక్య .బాలాజీ, కారిపోతుల. యుగంధర్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఎం. శ్రీనివాస్, ఎండి. ఉస్మాన్ ,ఎస్ .హైమ, జి. అరుణ, షమీం ,పాఠశాల పూర్వ విద్యార్థిని, విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## రైతు భరోసా సకాలంలో ఇవ్వాలి.. బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు విక్కీ నాయక్




చౌడాపూర్ మండల ప్రతినిధి జూన్ 10 /జనసముద్రం న్యూస్ :రైతు భరోసా సకాలంలో ఇవ్వాలని బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు విక్కీ నాయక్ అన్నారు.సోమవారం ఆయన ఓ సందర్భంగా మాట్లాడుతూ...జూన్ నెలలో రైతు పెట్టుబడి సాయం లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా ఎకరానికి 15000/- రూపాయలు ఇచ్చి తెలంగాణ రైతాంగాన్ని ఆదుకోవాలి విక్కీ నాయక్ డిమాండ్ చేశారు.బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతుబంధు డబ్బులు రైతులకు మే,జూన్,నెలలోనే రైతుల ఖాతాలో జమ చేసిందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ కొత్తగా రైతు భరోసా పథకాన్ని ప్రవేశపెట్టారు.కానీ ఇప్పటివరకు నియమ నిబంధనలు ప్రకటించక పోవడం చాలా దురదృష్టకరమన్నారు.అలాగే ఆగస్టులోపు రైతుల రుణమాఫీ చెయ్యాలని డిమాండ్ చేశారు.




## భువనగిరి మున్సిపల్ కమిషనర్ పై చర్యలు తీసుకోవాలి

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.10,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలో సమస్యలు తెలుసుకోవడానికి వచ్చిన తమపై దురుసుగా ప్రవర్తించిన భువనగిరి మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డిపై చర్యలు తీసుకోవాలని సోమవారం పట్టణ ప్రజలు డిమాండ్ చేశారు.ప్రజాపాలనలో దరఖాస్తులు పెట్టుకున్న ప్రజల దరఖాస్తులు అధికారుల నిర్లక్ష్యం వల్లే ప్రభుత్వం అందించే పథకాలు అందడం లేదని నాయకులు చల్లగురుగుల రఘుబాబు ఆవేదన వ్యక్తం చేశారు.పథకాలు అందని లబ్ధిదారులకు పథకాలు అందించే విధంగా అధికారులు పనిచేయాలన్నారు.



## యాదాద్రి జిల్లా కలెక్టరేట్లో ప్రారంభమైన ప్రజావాణి

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.10,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసంద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం అధికారులు ప్రారంభించారు.జిల్లా వ్యాప్తంగా ఆర్జిదారులు కలెక్టరేట్ కు వచ్చి తమ సమస్యలను లిఖితపూర్వకంగా అధికారులకు అందజేస్తున్నారు.జిల్లా కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్మోహన్ గౌడ్ ఆర్జీదారుల నుండి ఫిర్యాదులను స్వీకరిస్తున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## గ్రీవెన్స్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి:: జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ .10 సోమవారం ప్రజల నుండి స్వీకరించిన గ్రీవెన్స్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ లోని ఐ.డి.ఓ.సి. సమావేశ మందిరంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తో పాటు అదనపు కలెక్టర్ లోకల్ బాడీ లెనిన్ వత్సల్ టోప్పో అదనపు కలెక్టర్ రెవెన్యూ డేవిడ్ గార్లు పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. నిర్వహించిన గ్రీవెన్స్ లో ( 113 ) దరఖాస్తులు వివిధ సమస్యల పైన వచ్చాయి. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు ఎండర్స్ చేసి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు.ఈ గ్రీవెన్స్ లో సీఈఓ నర్మద, జిల్లా అధికారులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రైతుబంధు ఎటువాయే రైతు భరోసా జాడలేక పాయే రైతు భరోసా కొరకు ఎదురుచూస్తున్న రైతన్నలు

ఎల్కతుర్తి జూన్ 10 జన సముద్రం న్యూస్ ఎల్కతుర్తి మండలంలోని రైతులు జూన్ మొదటి వారంలోనే వర్షాలు కురవడం వల్ల విత్తనాల కొరకు ఎరువుల కొరకు రైతు బంధు పై ఆధారపడడం వలన ఈసారి కూడా వర్షాలు ముందుగానే పడ్డాయి కావున రైతులందరూ రైతు భరోసా కొరకు ఎదురు చూడడం జరుగుతుంది. రైతుబంధు జాడ లేకుండా పోయిందని రైతు భరోసా అయినా సకాలంలో వస్తే విత్తనాల కొరకు ఎరువుల కొరకు వాడుకోవచ్చని రైతులు ఎదురుచూస్తున్నారు కానీ గవర్నమెంట్ ఎన్నికల కోడ్ అడ్డం పెట్టుకొని ఇప్పటివరకు రైతు భరోసా డబ్బులు వేయకపోవడం బాధాకర విషయమని రైతులు వాపోతున్నారు రైతు భరోసా డబ్బులు వేస్తారా వేయరా అనే సందిగ్ధంలో ఉన్నారు రైతుబంధు పేరు మార్చి రైతు భరోసాగా మార్చిన ఇప్పటివరకు దాని ఊసే ఎత్తని ప్రభుత్వం ఇస్తాదా ఇవ్వదా అని ఎదురుచూస్తున్నారు ఎకరానికి రూ. 5,000 చొప్పున ఇచ్చే రైతుబంధు కాదు.. ఎకరానికి రూ. 7500 రైతుభరోసా ఇస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రైతాంగాన్ని మరిచిపోయారని రైతు ఏడ్చిన రాజ్యం ఎద్దు ఏడ్చిన ఎవుస%శీ% బాగుపడదని రైతులు అంటున్నారుమృగశిర కార్తె అయిపోయి.. నాట్లు మొదలై, దుక్కులు దున్నుతుంటే పెట్టుబడి సాయం కోసం ప్రతి సంవత్సరం జూన్ నెలలో ఇచ్చే రైతుబంధు గురించి ఇప్పటివరకు ఎలాంటి అప్డేట్ లేదు కార్యాచరణ లేదు

# గిరిజన ఉద్యోగుల పట్ల జాతి వివక్ష చూపుతున్న అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న జిల్లా విద్యాశాఖ అధికారి ను వెంటనే సస్పెండ్ చేయాలి బోడ రమేష్ నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 10 గిరిజన జిల్లాలో విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి అధిక ఫీజుల వసూళ్లను నియంత్రించాలి ప్రభుత్వ నియమాలు పాటించని, నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ప్రైవేటు పాఠశాలల పరిమిషన్లను వెంటనే రద్దు చేయాలిలేనియెడల 20వ తేదీన కలెక్టర్ ఆఫీస్ ముందు భారీ ఎత్తున ఆందోళన, ధర్నా కార్యక్రమం చేపడతాం బోడ రమేష్ నాయక్ లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మహబూబాబాద్ మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో పాల్గొని కలెక్టర్కు వినతి పత్రం అందజేస్తూ బోడ రమేష్ నాయక్ మాట్లాడుతూ మహబూబాబాద్ గిరిజన జిల్లాలో జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు విద్యా శాఖలో పనిచేస్తున్న గిరిజన ఉద్యోగుల పట్ల జాతి వివక్ష చూపుతూ గిరిజన ఉద్యోగులను విధుల నుండి తొలగిస్తున్నాడు జిల్లా విద్యాశాఖ అధికారి అవినీతి అక్రమాలకు పాల్పడుతూ జిల్లాలో ఉన్నటువంటి ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం ఇచ్చే డబ్బులకు ప్రకృతి పడి విద్య హక్కు చట్టాన్ని తుంగలో తొక్కుతున్నాడు అనుమతి లేని ప్రైవేటు పాఠశాలల పాఠశాలలపై చర్యలు తీసుకోకుండా వారు పడేసే ఎంగిలి మెతుకులకు ఆశపడి తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో వండర్ కిడ్స్ అనే పాఠశాల గత మూడు సంవత్సరాల నుండి ఎటువంటి పర్మిషన్ లేకుండా నడిపిస్తున్నారు అదేవిధంగా బయ్యారం మండలం గంధం పల్లి లోని అక్షర అనే పాఠశాల ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా సరైన స్కూల్ బిల్డింగ్ లేకుండా వాహనాలకు పర్మిషన్లు లేకుండా విద్య అర్హత లేని ఉపాధ్యాయులు పాఠశాలను నడుస్తున్న కూడా వారు పడేస్తున్న డబ్బులకు ఆశపడి దానిపై చర్యలు తీసుకోవడం లేదు ప్రైవేటు పాఠశాలలో విచ్చలవిడిగా వారికి ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్న కూడా వాటిపై నియంత్రణ చేయడం లేదు అదే విధంగా ప్రైవేటు



పాఠశాలలో పాఠ్యపుస్తకాలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అమ్ముకుంటున్న కూడా ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు ఇలాంటి చేతగాని జిల్లా విద్యాధికారి ఉండటం వలన మహబూబాబాద్ గిరిజన జిల్లాలో విద్యాభివృద్ధి చెందలేక పోతుంది కాబట్టి స్థానిక కలెక్టర్ దీనిపై విచారణ జరిపి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న గిరిజనుల పట్ల జాతి వివక్ష చూపుతున్న జిల్లా విద్యాధికారి రామారావు ను వెంటనే సస్పెండ్ చేయాలని కోరారు లేనియెడల ఈనెల 20 తారీకున అన్ని విద్యార్థి సంఘాలు కుల సంఘాలను కలుపుకొని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు భారీ ఎత్తున ధర్నా ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు

# అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ ని తరలించడం మానుకోవాలి:బీజేవైఎం

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.10,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి:-భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ నీ మోట కొండూరు మండలం చందేపల్లి గ్రామానికి తరలించాడని విరమించుకోవాలని భువనగిరి కలెక్టరేట్లో కలెక్టర్ హనుమంత్ కె.జెడంగే కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ మాట్లాడుతూ భువనగిరి పట్టణంలోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ ని తరలించడం ప్రభుత్వం వెంటనే మానుకోవాలని ఆయన అన్నారు 2017 వ సంవత్సరంలో తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన పట్టణ ఆవాస పాఠశాల బడి బయట పిల్లలు చదువుటకు వీలుగా పట్టణ ప్రాంతంలో నిర్వహించాలని సమగ్ర శిక్షణ నిధులతో భువనగిరి పట్టణంలో కొనసాగిస్తున్నారు కానీ ఇప్పుడు అరకొర వసతులతో రవాణా సౌకర్యం లేని మారుమూల గ్రామం మూటకొండూర్ మండలంలో ని చందేపల్లి గ్రామానికి మార్చుతున్నారు కానీ ఇది పట్టణ ప్రాంతంలో ఉండేటట్లు చూసి పిల్లల ఆరోగ్య వసతుల దృశ్య మారకుండా ఉండేటట్టు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ ని తరలించడం వెంటనే మానుకోకపోత యువమోర్చా ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం భువనగిరి పట్టణ శాఖ ప్రధాన



కార్యదర్శి కొలిచెలిమ మల్లికార్జున్, నాయకులు గీసా కొండల్,తాడూరి కిరణ్ కుమార్, వెంకటరమణ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# వెల్ఫేర్ బోర్డు కార్డుల అప్డేట్ అసిస్టెంట్ లేబర్ అధికారులకు లాగిన్ ఇవ్వాలి

## అనర్హులకు ఇచ్చిన వెల్ఫేర్ బోర్డు కార్డులను తక్షణమే తొలగించాలి

## దళారీ వ్యవస్థను నిర్మూలించాలి

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మునగాలతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సిఐటియు అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసి వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 2009 నుండి కార్డులు పొందిన కార్మికులకు ఆధార్ అప్డేట్ లేదని అప్డేట్ కొరకు హైదరాబాద్ వెళ్లాలని లేబర్ అధికారులు తెలియజేయడంతో చేసేది ఏమీ లేక కొంతమంది బోర్డు కార్యాలయాన్ని సంప్రదిస్తున్నారు మరి కొందరు హైదరాబాద్ వెళ్లలేక వచ్చే సంక్షేమ పథకాలకు అనర్హులుగా మిగిలిపోతున్నారు, కనుక ఆధార్ అప్డేట్ లాగిన్ స్థానిక అసిస్టెంట్ లేబర్ అధికారులకు లాగిన్ ఇవ్వాలని, జిల్లాలో దళారులు విచ్చలవిడిగా నిర్మాణ రంగానికి సంబంధంలేని అనర్హులను బోర్డులో చేర్చి తద్వారా సంక్షేమ పథకాలను ఇప్పించటంతో సంక్షేమ పథకాలు పక్కదారి పడుతున్నాయి తక్షణమే దళారుల వ్యవస్థను నిర్మూలించడానికి



రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని పెండింగ్ లో ఉన్న క్లైములను తక్షణమే పరిష్కారం అయ్యేలాగా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు,మండల కన్వీనర్ బచ్చలకూర స్వరాజ్యం మండల అధ్యక్షులు షేక్ దస్తగిరి ప్రధాన కార్యదర్శి మామిడి నాగేంద్రబాబు పట్టణ అధ్యక్షులు అల్లి నాగరాజు ఉపాధ్యక్షులు కోల ఆంజనేయులు ఎస్కే సైదా ఎం జాన్ పాషా కనకయ్య సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ సర్వసభ్య సమావేశం పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్

జన సముద్రం ప్రతినిధి దేవరకొండ జూన్. :10 ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందించడంతో పాటు చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తయ్యేలా అధికారులు చొరవ తీసుకోవాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే బాలు నాయక్ ఎంపీపీ బిక్కు నాయక్ అధ్యక్షతన నేరేడు గొమ్మా మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం లో పాల్గొన్న.పలువురు ఎంపీటీసీలు తమ మండలంలో నెలకొన్న వివిధ సమస్యలపై ప్రశ్నించగా, వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యల గురించి అధికారులు వివరిం చారుమండల అభివృద్ధికి అధికారులు కలిసికట్టుగా సాగాలని,అధికారులు, ప్రజా ప్రతినిధులు, కలిసికట్టుగా పనిచేసి మండలాన్ని అభివృద్ధి పరచాలని సూచించారు .ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేలా అధికారులు కృషి చేయాలన్నారు.విద్యా, వైద్యం పేద ప్రజలకు అందేలా అధికారులు నిరంతరంగా కృషి చేయాలన్నారు.ప్రతి గ్రామంలో నాణ్యమైన 24 గంటల విద్యుత్ నిరంతరంగా విద్యుత్ అందేలా అధికారులు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలన్నారు.వ్యవసాయ రంగంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందేలా చర్యలు చేపట్టాలన్నారు.ఫారెస్ట్ అధికారులు అడవే ఆధారంగా జీవించే స్థానిక ప్రజలను ఇబ్బందులకు గురి చేయకుండా చూడాలన్నారు.ప్రస్తుతం ఈదురు గాలుల




వల్ల కరెంటు తీగలపై చెట్లను పడకుండా ముందస్తుగానే చెట్లను తొలగించాలని అధికారులను సూచించారు.మండల అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పాల్గొన్నఎంపిడిఓ, వైస్ ఎంపీపీ, ఎంపీపీ,ప్రజాప్రతినిధులు, పలువురు ఎంపీటీసీలు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కమిషనర్ కి కృతజ్ఞతలు తెలియజేసిన బిఆర్ఎస్ నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.10,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి బిఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ తరపున సోమవారం ఉదయం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారు తలపెట్టిన 6 గ్యారెంటీల పథకముకు సంబంధించి అప్లికేషన్లను ఆన్లైన్ చేయవలసిందిగా కమిషనర్ కి విజ్ఞప్తి చేయగానే వెంటనే స్పందించి ఉన్నతాధికారులతో మాట్లాడి మధ్యాహ్నం వరకు మున్సిపల్ కార్యాలయంలో గృహజ్యోతి లో భాగంగా ప్రతి నెల 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడుకునే వారికి మరియు మహాలక్ష్మి పథకంలో భాగంగా 500 కే గ్యాస్ సిలిండర్ పథకాన్ని గతంలో ఆన్లైన్ కానీ ప్రజలు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తు పత్రాన్ని తీసుకొని మున్సిపల్ కార్యాలయం కు వచ్చినచో ఆన్లైన్ చేసే విధంగా కౌంటర్లను సోమవారం మధ్యాహ్నం ఏర్పాటు చేయడం జరిగింది.కావున భువనగిరి మున్సిపల్ కమిషనర్ రామాంజనేయులు రెడ్డికి బిఆర్ఎస్ పార్టీ తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఆన్లైన్ కానీ దరఖాస్తుదారులు అందరు కూడా రేపటి నుండి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటర్ల వద్దకు వెళ్లి ఆన్లైన్ చేపించుకోవాల్సిందిగా తెలియజేశారు.



# నూతన ఫ్లెక్సీ షాప్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే

జూన్ 10 జన సముద్రం న్యూస్ చింతపల్లి మండల కేంద్రంలో నూతన ఆర్ఆర్ డిజిటల్స్ ఫ్లెక్సీ షాప్ ను ప్రారంభించి షాప్ యజమానికి శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ అనంతరం ఎమ్మెల్యే బాలు నాయక్ ను షాప్ యజమాని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ భవాని పవన్ కుమార్,మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం, మాజీ సర్పంచ్ ముచర్ల గిరి, ప్రజా ప్రతినిధులు, నాయకులు ,కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు

# రైతు బంధు తక్షణమే రైతుల ఖాతాలలో జమచేయాలి

## -బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వాన చినుకు పడితే రైతు బంధు పైసలు పడేవి.

## -షరతులు లేకుండా ఎకరాకు రూ. 7500 ఇవ్వాలి.

## -బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



జన సముద్రం ప్రతినిధి దేవరకొండ జూన్ :10వానాకాలం రైతు బంధు తక్షణమే రైతుల ఖాతాలలో జమచేయాలి .అని ప్రభుత్వాన్ని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ.వానాకాలం వచ్చింది, కానీ రైతులకు పంట పెట్టుబడి సహాయం గురించి కాంగ్రెస్ నోరు మెదపడం లేదు అని ఆయన అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వాన చినుకు పడితే రైతు బంధు పైసలు పడేవి అని ఆయన తెలిపారు.ప్రభుత్వం రైతు భరోసా డబ్బులు వెంటనే విడుదల చేయాలి అని కోరారు.షరతులు లేకుండా ఎకరాకు రూ. 7500 ఇవ్వాలి అని డిమాండ్చేశారు .ప్రసంగాల్లో, మ్యానిఫెస్టోలో పంట కాలానికి ముందే ప్రతి ఎకరాకు ఇస్తామని చెప్పారు అని ఆయన అన్నారు.ఇప్పుడు రైతులను మోసం చేయడం సరికాదు అని అన్నారు.పంట ప్రారంభం అయ్యింది. విత్తనాలు వేస్తున్నారు. రైతు భరోసా వేయడం లేదు అని తెలిపారు.కెసిఅర్ బస్సు వేసుకొని అడిగితే రైతు బంధు కొందరికి వేశారు అని ఆయన గుర్తు చేశారు.ప్రజా సమస్యల మీద, రైతు సమస్యల మీద దృష్టి సారించాలి ఆయన ప్రభుత్వానికి సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయాన్ని చిన్న చూపు చూస్తున్నది అని ఆయన తెలిపారు.ఎరువులు కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి అని కోరారు.కాంగ్రెస్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి రైతులను దగా చేయడం మంచిది కాదు అని ఆయన తెలిపారు.

# అధిక వేగంతో ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన లారీ



జన సముద్రం న్యూస్, పినపాక, జూన్ 10.

పినపాక మండలం, సీతారాంపురం గ్రామ శివారులో భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ వద్ద సోమవారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా వస్తున్న లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టగా, ఈ ఘటనలో ద్విచక్రంపై ఉన్న వారికి గాయాలయ్యాయి.వెంటనే గమనించిన స్థానికులు వారిని మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న ఏడూళ్ళ బయ్యారం సీఐ కరుణాకర్, ఎస్ఐ వెంకటప్పయ్య ఘటనాస్థలానికి చేరుకుని లారీ డ్రైవర్ ని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిసింది. మణుగూరు - ఏటూరు నాగారం ప్రధాన రహదారిపై ఇసుక లారీలు, బొగ్గు లారీల వలన అనేక ప్రమాదాలు తరచూ జరుగుతూ ఉండటంతో ఈ రహదారిపై ప్రయాణం చేసే వాహనదారులు ప్రాణాన్ని అరచేతిలో పెట్టుకుని తమ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు. ఇకనైనా అధికారులు మేల్కొని భారీ వాహనాలపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం ,డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులను ముమ్మరంగా నిర్వహిస్తూ ఇసుక లారీల వేగంపై పర్యవేక్షిస్తూ ప్రజల ప్రాణాలను కాపాడే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటే బాగుంటుందని వాహనదారులు కోరుకుంటున్నారు.

# డ్రైనేజీ లేక అవస్థలు పడుతున్న ప్రజాలు

## పట్టించుకోని 17వ డివిజన్, 2వా దివిజన్ కార్పొరేటర్లు .

## అధికారులకు ,నాయకులకు ప్రజా సమస్యలు పట్టవా.......?



(జనసముద్రం వార్తలు) జూన్10

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా : (ప్రతినిధి) జవహార్ నగర్ మున్సిపల్ పరిధిలో రెండవ డివిజన్ వై యస్ ర్ నగర్,కాలనీలో సమస్యలను పట్టించుకోని. అధికారులు. మరియు డివిజన్ కార్పొరేటర్లు,రెండవ డివిజన్ రోడ్లు డ్రైనేజీలు లేక వర్షాకాలం వస్తే చాలు ,ఇండ్లలోకి నీరు చేరి భయభ్రాంతులకు .గురవుతన్న ప్రజలు డివిజన్ కార్పొరేటర్ కు, దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లిన. కనీసం సమస్యలు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా మా యొక్క సమస్యలను మున్సిపల్ . కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి స్పందించి. సమస్యలు వెంటనే పరిష్కరించాలని ,రెండవ డివిజన్ ప్రజలు కోరుతున్నారు.ఇక్కడ సమస్యలు ఉన్నాయి కాబట్టి చేయనిపని కుడా చేసమని చెప్తూ ప్రభుత్వం ఖజానాను జేబులు నింపుకుంటున్న ,కార్పొరేటర్లు . ఎన్నికల సమయంలో డ్రైనేజీలు వేస్తాం రోడ్లు వేస్తాం అని మాయమాటలు, చెప్పి గెలిచిన తర్వాత చేతులు దులిపేసుకుంటున్నారు . మున్సిపల్ అధికారులకు ఆటు కార్పొరేటర్లకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా విని విననట్టు వ్యవహరిస్తున్నారు. విధి లైట్లు లేవు, స్తంభాలు లేవు అని అడుగుతే ప్రభుత్వ అధికారులు మా దగ్గర స్టాకు లేవని చెప్తున్నారు.మేము మా సమస్యలను అటు ప్రభుత్వ అధికారులకు ఇటు డివిజన్ కార్పొరేటర్లకు ఎలా చెప్పుకోవాలో అర్థం కావడం లేదు. గత ప్రభుత్వం చేయలేనువంటి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో నైనా డ్రైనేజీ సమస్యలను పరిష్కరిస్తారని 2డివిజన్ మరియు 17వా డివిజన్ ప్రజలు వేడుకుంటున్నారు.



# నేడే ఎడ్ సెట్ ఫలితాలు. టీచర్ ఉద్యోగానికి పెరుగుతున్న ఆదరణ

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 10 జూన్తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మే 23న ఎడ్ సెట్-2024 (బి.ఎడ్) అర్హత పరీక్ష నిర్వహించడం జరిగింది.ఈ పరీక్షకు సుమారుగా 33,789 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు.87శాతం మేరకు అభ్యర్థులు ఎడ్ సెట్ పరీక్షకు హాజరయ్యారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎడ్ సెట్ ఫలితాలు నేటి (11-జూన్-2024) మధ్యాహ్నం 3:30 గంటలకు విడుదల కానున్నాయి.ఉన్నత విద్యా మండలి చైర్మన్ లింబాద్రి ఈ ఫలితాలను విడుదల చేయనున్నారు.సమాజ నిర్మాతలుగా పేరు పొంది దేశ సౌభాగ్యం కోసం సేవలు చేసే దిశగా నేటి యువత టీచర్ ఉద్యోగానికి ఆసక్తి కనబరుస్తున్నారు. అడుగులు వేస్తున్నారు. టీచర్ ఉద్యోగం కావాలనే ఉత్సాహం ఉన్న అభ్యర్థులు ఈ ఎడ్ సెట్-2024 పరీక్షకు హాజరైన విషయం విధితమే.





## వర్షాకాలం దృష్ట్యా విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని డి.ఈ విజయ్

జనసముద్రం న్యూస్ జూన్ 10 మహబూబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేట గ్రామంలో సోమవారం కొత్తపేట సెక్షన్ విద్యుత్%ఆ% సిబ్బంది తో సమీక్ష నిర్వహించారు. కొత్తపేట సబ్స్టేషన్ తనిఖీ చేశారు,విద్యుత్ సరఫరా లో అంతరాయాలు రాకుండా తగు చర్యలు తీస్కోవాలని ,విద్యుత్ లైన్లను తనికి చేయాలని, ట్రాన్స్ఫార్మర్స్ మరమత్తులు వెంటనే చేయాలని సూచించారు, వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని , గాలుల వలన ఎక్కడైనా విద్యుత్ వైర్లు తెగిపడినట్టు గుర్తిస్తే వాటికి దూరంగా జరిగి సంబంధిత విద్యుత్ అధికారులకు తెలియజేయాలని, పశువుల కాపరులు ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు పశువులను అటువైపు వెళ్లకుండా చూసుకొని అప్రమత్తంగా ఉండాలని మరియు సంబంధిత విద్యుత్ అధికారులకు తెలియజేసి పశువులకు గాని మనుషులకు గానీ ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అవగాహన కల్పించాలని తెలిపారు ఈ కార్యక్రమం లో ఏ.ఈ , మరియు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.



## బండి సంజయ్ కుమార్ కి శుభాకాంక్షలు తెలిపిన పడమటి జగన్మోహన్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.10,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి:–ఢిల్లీలో బండి సంజయ్ కుమార్ కేంద్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి మరియు కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు.




## అంగన్వాడీ కేంద్రం లో పచ్చి బాలింతలకు మురిగి న కోడి గ్రుడ్లు పంపిణీ

### ప్రజల ఆరోగ్యంపై నిర్లక్ష్యం వహిస్తున్న అంగన్వాడి టీచర్ .

జన సముద్రం న్యూస్ జూన్ 10 మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేట విలేజ్ అంగన్వాడి సెంటర్ లో ప్రజల ఆరోగ్యంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అంగన్వాడి టీచర్ రోజువారి పచ్చి బాలింతలకు ఇస్తున్న కోడిగుడ్లు మురిగిపోయిన అలాగే పంపిణీ చేస్తున్నారు తక్కువ రేటుకు కోడిగుడ్లు కొనుగోలు చేసి బాలింతలకు ఇస్తున్నారు గుడ్లు వండుకొని తిందామని పగలగొట్టి చూడగా కోడిగుడ్డు లోపల మురిగి లోపల పురుగులు ఏర్పడి ఉన్నాయి ఆయన అలాగే పంపిణీ చేశారు ఈ విషయంపై అంగన్వాడి పై అధికారులు స్పందించి అంగన్వాడి టీచర్ల వెంటనే సస్పెండ్ చేయాలని గ్రామస్తులు వాపోతున్నారు ఇలాంటి ఖరాబైన గుడ్లను తిన్నవారికి అస్వస్థత గురై హాస్పిటల్లో ట్రీట్మెంట్ తీసుకుంటున్నారని గ్రామస్తులు తెలిపారు ఈ విషయంపై అధికారులు స్పందించి యాక్షన్ తీసుకోవాలని అంగన్వాడి టీచర్ వెంటనే సస్పెండ్ చేయాలని కోరారు

# సివిల్స్ స్థాయిలో గ్రూప్-1 పరీక్ష

## మహాలక్ష్మి , గృహజ్యోతి పథకాలపై ప్రశ్నలు.



(4) A-II; B-IV; C-I; D-III

50. మహాలక్ష్మి పథకం క్రింద గృహ అవసరాల నిమిత్తం ఎల్.పి.జి. గ్యాస్ సిలిండర్లను సబ్సిడి ధరలకు సరఫరా చేయడం దానికి సంబంధించి క్రింది వాటిని పరిగణించండి :
A. ఈ పథకం తెల్ల రేషన్ కార్డు కలిగియున్న వారికే వర్తిస్తుంది.
B. ఈ పథకం అమలుకు అవసరమైన డబ్బును ఆయిల్ మార్కెటింగ్ కంపెనీ (OMC) లకు వార్షిక ప్రాతిపదికన బదిలీ చేస్తుంది.
C. ఆయిల్ మార్కెటింగ్ కంపెనీ (OMC) లు లబ్ధిదారులకు చెల్లించవలసిన సబ్సిడీలను 'ప్రత్యక్ష ప్రయోజన బదలీ' పద్ధతిలో చెల్లిస్తారు.
D. గాస్ సిలిండర్ల సంఖ్య ఎంత అనేది గృహయాజమాని లబ్ధిదారు గత ఐదు సంవత్సరకాలంలో సగటున వాడిన దాని పరిమితి పై ఆధార పడి ఉంటుంది.
పై వ్యాఖ్యలలో ఏవి సరైనవి ?
(1) A మరియు D మాత్రమే (2) A, B, C మరియు D
(3) A, B మరియు C మాత్రమే (4) A మరియు C మాత్రమే

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 10 జూన్తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షలకు 74 శాతం హాజరు కావడం జరిగింది.ఈ పరీక్షలకు 4.03 మంది అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్నారు. 3.02 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కావడం జరిగింది.అక్కడక్కడ చెదురు, ముదురు సంఘటనలు చోటు చేసుకోవడంతో విద్యార్థులు ఆందోళనకు దిగిన విషయం విధితమే.ఒక నిమిషం నిబంధన మూలంగా కొందరు అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకోలేకపోయారు. అధికారులు వారిని పరీక్షకు అనుమతివ్వ కపోవడంతో అభ్యర్థులు కన్నీరు పెట్టుకున్నారు. చైన్, వాచీ, బెల్ట్, బంగారు ఆభరణాలు,



గాజులు, షూస్, సెల్ ఫోన్, బ్యాగ్ లు పూర్తిగా నిషేధించారు.అభ్యర్థులను క్షుణ్ణంగా పరిశీలించి తనిఖీలు ముమ్మరం చేసి పరీక్ష కేంద్రం లోనికి అనుమతించారు. గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష, సివిల్స్ స్థాయిలో కఠిన తరంగా ప్రశ్నలు రావడం జరిగింది.మహాలక్ష్మి పథకం,గృహ జ్యోతి పథకం ద్వారా గృహ అవసరాల నిమిత్తం రూ 500లకే ఎల్.పి.జి. గ్యాస్ సిలిండర్లను సబ్సిడీ ధరలకు సరఫరా చేయడం పై ప్రశ్నలు వచ్చాయి.మరికొన్ని ప్రశ్నలు గణితం సబ్జెక్టు లో ఆలోచించేవిగా, సమయాన్ని వెచ్చించేవిగా ప్రశ్నలు వచ్చాయని నిపుణులు పేర్కొంటున్నారు.గ్రూప్ 1పరీక్ష క్లిష్టతరంగా, కఠినంగా ఉందని, సివిల్స్ తరహాలో కొంతకాలం పాటు ప్రాణాలికాబద్ధంగా ప్రిపేర్ అయిన అభ్యర్థులు మాత్రమే మెయిన్స్ కు అర్హత సాధిస్తారని అభిప్రాయపడుతున్నారు.అక్టోబర్ 21న మెయిన్స్ పరీక్ష జరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం.ఏది ఏమైనా గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష ఆన్సర్ కీ వస్తేనే మార్కులు అంచనా వేసుకోవచ్చని అభ్యర్థులు చర్చించుకుంటున్నారు.



## సీనియర్ న్యాయవాది సుంకర చంద్రయ్య మృతి బాధాకరం -మానవ హక్కుల సంఘం మాజీ చైర్మన్ జస్టిస్ జి. చంద్రయ్య

జనసముద్రం ప్రతినిధి మునగాల హైకోర్టు న్యాయవాది సుంకర చంద్రయ్య మృతి బాధాకరమని మానవ హక్కుల సంఘం మాజీ చైర్మన్ జస్టిస్ జి. చంద్రయ్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని విజయరాఘవపురం గ్రామంలో సుంకర చంద్రయ్య దశదిన కర్మ సందర్భంగా ఏర్పాటు చేసిన సంతాప సభలో ఆయన పాల్గొని అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాది వృత్తిపట్ల అంకితభావంతో నీతి నిజాయితీతో పనిచేసిన గొప్ప వ్యక్తి చంద్రయ్య అన్నారు. పేద వర్గాలకు న్యాయ సహాయాన్ని అందిస్తూ గొప్ప వ్యక్తిగా పేరుపొందారని కొనియాడారు. ఈ సందర్భంగా గ్రామీణ ఉద్యోగుల సమైక్య అధ్యక్ష, కార్యదర్శులు కన్నల్ శ్రీనివాసరావు, కంకణాల మధు లు మాట్లాడుతూ సొంత గ్రామానికి సేవ చేయాలని ఉద్దేశంతో గ్రామీణ ఉద్యోగుల సమైక్య అభివృద్ధికి నిరంతరం సహాయ సహకారాలు అందించారని తెలిపారు. సమైక్య సభ్యులందరికీ చేదోడువాదోడుగా ఉండే వ్యక్తి చంద్రయ్య అని కొనియాడారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యంతో ఉండాలని, ఆ భగవంతుడు వారికి ఎల్లవేళలా అండగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బంధుమిత్రులు స్నేహితులు . గ్రామీణ ఉద్యోగుల సమాఖ్య సభ్యులు, సిపిఎం నాయకులు బురి శ్రీరాములు, చంద్రయ్య కుటుంబ సభ్యులు బంధుమిత్రులు, పలువురు పాల్గొన్నారు.



## హుజురాబాద్ లో డాక్టర్ కవ్వంపల్లి జన్మదిన వేడుకలు

జన సముద్రం న్యూస్ హుజురాబాద్ జూన్ : 10 హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కరీంనగర్ అధ్యక్షులు, మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గారి జన్మదినం పురస్కరించుకొని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా జన్మదిన వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సొల్లు బాబు,గూడూరు స్వామి రెడ్డి, వేముల పుష్పలత,లావణ్య,, వడ్లూరి విజయకుమార్, నేరెళ్ల మహేందర్ గౌడ్, సుశీల, లక్ష్మి, రాధ, మహేశ్వరి, , కొలిపాక శంకర్,ఎర్ర రవీందర్,ఎర్ర రమేష్,, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎర్ర శ్రీనివాస్, బండారి సదానందం,ఎండి.థౌశిక్,సలీం,ఎండి చాందుమోరే తిరుపతి,రాఘవేంద్ర, బిక్షపతి, విద్యాసాగర్ రెడ్డి,జనార్దన్ రెడ్డి, ,ఎర్ర కుమార్, కిరణ్ రెడ్డి,కుర్ర శ్రీనివాస్, సంపత్,తో పట్టు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## అకాల వర్షాలతో నష్ట పోయిన బాధితులకు అండగా నిలిచిన తాజా మాజీ సర్పంచ్

జనసముద్రం ప్రతినిధి తిప్పర్తి(జూన్ 10):నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలం సర్వారం పంచాయితీ పరిధిలోని బుసిరెడ్డి గూడెం లో గల ఇళ్లలోకి అకాల వర్షాల కారణంగా నీరు రావడంతో నిత్య అవసర వస్తువులు తడవడం తో ఇబ్బంది పడుతున్న వారికి సర్వారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ పుల్లాభట్ల ప్రవీణ్ కుమార్ వారి కుటుంబాలకు బియ్యం సంచులను అందచేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ యువజన అధ్యక్షులు జేర్రిపోతుల నాగరాజు,మండల నాయకులు ఇంజమూరి రమేష్ ,లింగయ్య,శంకర్ , ఉదయ్ ,సైదులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన సందర్భంగా రక్తదానం చేసిన ఎర్ర శ్రీనివాస్



జన సముద్రం న్యూస్ హుజూరాబాద్ జూన్ 10:కరీంనగర్ జిల్లా మానకొండూరు, నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన సందర్భంగా ప్రజా భవన్ లో వారి జన్మదినం సందర్భంగా రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఓరుగంటి నర్సమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే.




జూన్ 10 జన సముద్రం న్యూస్ చింతపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఓరుగంటి యాదయ్య తల్లి ఓరుగంటి నర్సమ్మ కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన విషయం తెలుసుకొని నేడు ఓరుగంటి యాదయ్య స్వగృహంలో వ కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసా కల్పించిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్దన్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం, ఎంపీపీ భవాని పవన్ కుమార్, మాజీ సర్పంచ్ ముచర్ల గిరి ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్ష పేపర్ లీకేజ్ పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి.



జూన్ 10 జన సముద్రం న్యూస్భారత రాష్ట్ర సమితి పార్టీ విద్యార్థి విభాగం (బిఆర్ఎస్వి) చింతపల్లి మండల అధ్యక్షుడు ఆరెకంటి మురళిదేశవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చదవడానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీట్ పరీక్ష ఫలితాలపై అనేక అనుమానాలు వెలువడుతున్న తరుణంలో పరీక్ష నిర్వహించిన తీరుపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని, మే 5న పరీక్షను నిర్వహించడం జరిగింది.దాదాపు దేశవ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థులు పరీక్షను రాశారు. ప్రకటించిన ఫలితాల్లో అనేక అవకతవకలు జరిగాయని విద్యార్థులు, విద్యార్థి తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.వారి అనుమానాలకు సజీవ సాక్ష్యం ఆరుగురు విద్యార్థులకు 720 మార్కులకు 720 మార్కులు రావడం మరల వారి యొక్క పరీక్ష కేంద్రం ఒకటే కావడం వలన వారి అనుమానాలకు బలాన్నిస్తుంది. కావున తక్షణమే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించి పరీక్ష రాసిన మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే నీట్ పరీక్షను రద్దు చేయాలనీ దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్ర ప్రభుత్వానికి చెప్పిన కూడా వారి మాటని పెడచెవిన పెట్టి, నిర్లక్ష్యం చేయడం ద్వారా వేలాది మంది ప్రతిభగల విద్యార్థులు మెడికల్ విద్యకు దూరమవుతున్నారు. ప్రస్తుత విద్యాసంవత్సరం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై, పేపర్ లీకేజీలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జిచేతవిచారణ జరిపించాలని ఆరెకంటి మురళి డిమాండ్ చేయడం జరిగింది.



## కురుమ సంఘం ఆధ్వర్యంలో మన గొర్ల కాపరుల సమస్యల పైన కలెక్టరు మరియు జెడి కి వినతిపత్రం జిల్లా అధ్యక్షులు చీర అశోక్ కురుమ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 10 ఇవ్వడం జరిగింది జెడి మాట్లాడుతూ ఈ వారం రోజులు లోపు తప్పకుండా డీడీలు కట్టినటువంటి గొర్రెల కాపరులకు తప్పకుండా డబ్బులు ఇవ్వడం జరుగుతుంది అని చెప్పడం జరిగింది. దానితోపాటు ఎవరైతే డీడీలు కట్టిన వారు ఆధార్ కార్డు ఎకౌంటు బుక్కు తీసుకొని వెటర్ని డాక్టర్ వద్ద ఉన్నటువంటి అప్లికేషన్ తీసుకొని బ్యాంకులో ఇవ్వాల్సి వస్తుంది కాబట్టి సొసైటీ అధ్యక్షులు మరియు కుల పెద్ద మనుషులు చొరవ తీసుకోవాలని కోరుచున్నాము ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు మధుగిరి పెద్ద సాంబన్న ముఖ్య సలహాదారుడు గౌండ్ల యాదగిరి కోరే దేవేందర్ కమిటీ సభ్యులు కంచ మొగిలి మండల అధ్యక్షులు ముదిగిరి మల్లయ్య మరియు కోరే శ్రీనివాస్ మరియు ప్రత్యేకంగా ఆలేరు మరియు ఉప్పరపల్లి నుంచి వచ్చినటువంటి కులస్తులకు పేరుపేరునా కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి మీ అమూల్యమైన సమయాన్ని కేటాయించినందుకు కుల బాంధవులందరికీ కులాభివందనాలు కుల క్షణార్థులు తెలియజేస్తూ జిల్లా అధ్యక్షులు చీర అశోక్ కురుమ

# హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణకు పుట్టినరోజు శుభాకాంక్షలు: గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ్యం. జూన్.10. గుడ్లవల్లేరు మండలం కౌతవరం గ్రామంలో ఘనంగా జరిగిన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు వేడుకలు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు బూరగడ్డ శ్రీకాంత్ తో కలిసి బాలయ్య బాబు పుట్టినరోజు కట్ చేసి.... అభిమానులు టిడిపి నేతలకు తినిపించిన ఎమ్మెల్యే రాము. జిందాబాద్ నటసింహం బాలకృష్ణ అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేసిన అభిమానులు. అనంతరం మండల టిడిపి నాయకుడు మల్లిపెద్ది సుబ్రహ్మణ్యం పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాము..... సుబ్రహ్మణ్యం కు కేక్ తినిపిస్తూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన రాము. సుబ్రహ్మణ్యం.... ఎమ్మెల్యే రాములను సత్కరించిన టిడిపి నాయకులు.పర్యటనలో భాగంగా గ్రామంలోని స్వర్గీయ ఎన్టీఆర్, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు నివాళులర్పించి..... టిడిపి జెండా ఎగరవేసిన ఎమ్మెల్యే రాము. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కామెంట్స్సినీ, రాజకీయ రంగాలలో తిరుగులేని ప్రజాదరణతో బాలయ్య బాబు నిండు నూరేళ్ళూ ఆనంద, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనసారా కోరుకుంటున్నాను. పెద్ద ఎత్తున జరుగుతున్న బాలయ్య బాబు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉంది.సినీరంగంలో అభిమాన కథానాయకుడిగా.. రాజకీయ రంగంలో ఆదర్శ ప్రజానాయకుడిగా వెలుగొందుతూ.. ..బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి చైర్మన్‌గా సామాజిక రంగంలో సైతం... ప్రజలకు విశేష సేవలందిస్తున్న హిందూపూర్ హ్యాట్రిక్ శాసనసభ్యులు శ్రీ నందమూరి బాలకృష్ణకు హృదయపూర్వక జన్మదిన



శుభాకాంక్షలు. ఆ భగవంతుని ఆశీస్సులతో మా బాలయ్య నిండు నూరేళ్ల సంపూర్ణ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని.. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. పుట్టినరోజు వేడుకల్లో పెద్ద సంఖ్యలో బాలయ్య బాబు అభిమానులు, గుడ్లవల్లేరు మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన ఏపీకి చెందిన ముగ్గురు ఎంపీలు..వారి వివరాలు..

జనసముద్రంన్యూస్, జూన్ 10ఆంధ్రప్రదేశ్ కు చెందిన ముగ్గురు ఎంపీలకు ప్రధాని మోదీ కేబినెట్ లో చోటు దక్కింది. నేడు రాష్ట్రపతి భవన్ లో ప్రధాని మోదీతో పాటు వారు ప్రమాణస్వీకారం చేశారు. శ్రీకాకుళం ఎంపీ కింజారపు రామ్మోహన్ నాయుడు, గుంటూరు ఎంపీగా తొలిసారి పోటీ చేసి గెలిచిన పెమ్మసాని చంద్రశేఖర్, నరసాపురం ఎంపీ భూపతిరాజు శ్రీనివాస్ వర్మ కేంద్రమంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. అయితే, వీరికి ఏ శాఖలు కేటాయించారనేది మాత్రం తెలియాల్సి ఉంది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో 3.27 లక్షల ఓట్ల మెజారిటీతో గెలుపొందిన రామ్మోహన్ నాయుడు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగానూ పనిచేస్తున్నారు. తన తండ్రి దివంగత ఎర్రన్నాయుడు 2012 నవంబర్ లో రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో రామ్మోహన్ నాయుడు రాజకీయ రంగప్రవేశం చేశారు. 2014లో పోటీ చేసి 1.27 లక్షల ఓట్లకుపైగా మెజారిటీతో శ్రీకాకుళం ఎంపీగా విజయం సాధించారు. 2019లోనూ ఎంపీగా గెలిచారు. ఇటీవలే జరిగిన 2024 సార్వత్రిక ఎన్నికల్లో గెలిచి ఇప్పుడు కేంద్రమంత్రి అయ్యారు. తనకు కేంద్రమంత్రిగా అవకాశం దక్కడంతో నరసాపురం ఎంపీ శ్రీనివాస వర్మ భావోద్వేగానికి గురయ్యారు. ఈక్రమంలో ఆయన ముందుగా సోము వీర్రాజు ఆశీర్వాదం తీసుకున్నారు. ఆ తరువాత ఆయనను ఆలింగనం చేసుకున్నారు. ఇది ఏపీ బీజేపీ కార్యకర్తల విజయమంటూ శ్రీనివాస్ వర్మ ఆనంద భాష్పాలు రాల్చారు. ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ఆయన టీడీపీ, జనసేన మద్దతుతో అనూహ్య విజయం సాధించారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థి గూడూరి ఉమాబాలపై 2,76,802 ఓట్ల ఆధిక్యం సాధించారు. గుంటూరు ఎంపీగా తొలిసారి పోటీ చేసిన పెమ్మసాని చంద్రశేఖర్ 3,44,695 ఓట్ల



మెజారిటీతో గెలుపొందారు. అంతర్జాతీయంగా ఆయనకున్న అనుభవం రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకురావడం, ఇక్కడి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఉపకరిస్తుందనే ఉద్దేశంతో ఆయనను కేంద్రమంత్రి పదవికి చంద్రబాబు ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. గుంటూరు జిల్లా తెనాలి మండలం బుర్రిపాలెంకు చెందిన పెమ్మసాని ఎంబీబీఎస్ చదివి, పీజీ చదివేందుకు అమెరికా వెళ్లిన ఆయన అనతికాలంలోనే అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు.


# నీట్ పరీక్షా స్కామ్ పై... సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

## గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి "డిఎం ఓబులేసు యాదవ్"...

అన్నమయ్య జిల్లా ఇన్చార్జ్ న్యూస్ రిపోర్టర్ జూన్ 10 జనసముద్రం న్యూస్ ఉమ్మడి కడప జిల్లా రాయలసీమ విద్యార్థి యువజన సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిఎం ఓబులేసు విలేకరులతో మాట్లాడుతూ... నీట్ పరీక్షా స్కామ్ పై విచారణ జరిపించాలని పేపర్ లీక్ అవ్వటం వాళ్ల ఎగ్జామ్ రాసిన ప్రతిభ గల విద్యార్థులు నష్టపోయారని వారికి న్యాయం చేయాలని,ఈ విద్యా సంవత్సరం ఎన్టిఏ విడుదల చేసిన పరీకా ఫలితాలపై, పేపర్ లీకేజ్ పై సెట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి ప్రతిభగల విద్యార్థులకు న్యాయం చేయాలని గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.ఎం. ఓబులేసు యాదవ్ డిమాండ్ చేశారు గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమైక్య కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిఎం ఓబులేసు యాదవ్ మాట్లాడుతూ నీట్ యూజీ 2024 ఫలితాల్లో 67 మంది విద్యార్థులకు ఆలిండియా ఫస్ట్ ర్యాంక్.. దీనిలో ఏడుగురు హర్యానాకి చెందిన ఒకే ఎగ్జామ్ సెంటర్ వారు కావడం మరియు వారికి 720/720 మార్కులు రావడంతో ఎన్నో అనుమానాలు రేగుతున్నాయని అదే సెంటర్లో ఎగ్జామ్ రాసిన జాన్వీ అనే విద్యార్థిని 179 ప్రశ్నలను అట్టెంప్ట్ చేయగా అందులో 163 కరెక్ట్ అయ్యాయి అలా చూసుకుంటే ఆమెకు 636 మార్కులు రావాలి కానీ 720/720 ఎలా వచ్చాయని వీటి కారణంగా అనేక అనుమానాలు ఉన్నాయనిఎంతో మంది విద్యార్థులకు సాధ్యం కాని విధంగా 718, 719 మార్కులు వచ్చాయి.. (о4, -1) విధానాన్ని నీట్ ఎగ్జామ్లో ఫాలో అవుతారు.. అలా చూసుకుంటే 718, 719 మార్కులు ఎలా సాధ్యమని ప్రతిభగల విద్యార్థుల జీవితాలతో



చెలగాటమాడుతూ దీని వెనకాల లక్షల వ్యాపారం చేశారని మండిపడ్డారు జూన్ 14 తారీకు విడుదల చేస్తానన్న ఫలితాలు జూన్ 4వ తారీకు ఎలక్షన్ కౌంటింగ్ రోజు విడుదల చేయటంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారుతక్షణమే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించి మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు .రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే నీట్ పరీక్షని రద్దు చేయాలని దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు చెప్తున్నా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా వేలాదిమంది ప్రతిభగల విద్యార్థులు మెడికల్ విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు పేపర్ లీక్ అవ్వటం వాళ్ల ఎగ్జామ్ రాసిన ప్రతిభ గల విద్యార్థులు నష్టపోయారని వారికి న్యాయం చేయాలని,ఈ విద్యా సంవత్సరం ఎన్టిఏ విడుదల చేసిన పరీకా ఫలితాలపై, పేపర్ లీకేజ్ పై సెట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి ప్రతిభగల విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జి ఆర్ ఎస్ వై ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇపెంట పవన్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు పప్పుశెట్టి రెడ్డి సాయి, నవీన్ మహబూబ్ తార, మహమ్మద్ సైపుల్ల, పేర్ల నాగ మునేయ్య, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు



## బాలకృష్ణ పుట్టిన రోజు సందర్భంగా అన్న సంతర్పణ

రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ జూన్ 1 0

ఆంధ్ర ప్రదేశ్ హిందూపురం శాసనసభ్యులు సినీ నటులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు గారి కుమారులు నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా వారి అభిమానులు రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు పంచాయతీ పాపిరెడ్డి పల్లె యాదవ కాలనీ వాస్తవ్యులు యువకులు కీర్తిశేషులు ముక్కర శంకరయ్య గారి కుమారులు ముక్కర వెంకటసుబ్బయ్య/వారి ముద్దుపేరు సుబ్బయ్య/10/06/2024 న రైల్వే కోడూరు నియోజకవర్గంలోని జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమంలో వృద్ధులకు దివ్యాంగులకు బాలబాలికలకు ప్రత్యేక అన్నసంతర్పణ ఏర్పాటు చేశారు ఆనంద నిలయము నందు ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరూ హిందూపురం శాసనసభ్యులు సినీ నటులు నందమూరి బాలకృష్ణ గారు ఆయుర్ ఆరోగ్యం భోగభాగ్యాలతో వర్ధిల్లాలని వారి అభిమానులు ముక్కర వెంకటసుబ్బయ్య ప్రత్యేక అన్నదానం జరిపించి అందరి ఆకలి తీర్చిన ముక్కర వెంకటసుబ్బయ్య కుటుంబం సుఖసంతోషాలతోనూ ఆయుర్ ఆరోగ్యాలతోనూ ముక్కోటి దేవతల ఆశీస్సుల ద్వారా వర్ధిల్లాలని జీవనజ్యోతి ఆనంద నిలయము నందు ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరు పేరుపేరునా ప్రత్యేకంగా తెలిపారుఇలాగే అన్నదానం జరిపించదలచిన దాతలు చిన్నారుల పుట్టినరోజులకు మరియు పెద్దల పెళ్లి రోజులకు మరియు పెద్దల వేరే ఇతర ఏ శుభకార్యాలకైనా మరియు వర్ధంతిలకైనా అన్నదానం జరిపించదలచిన వారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 9703105755,9014184279 8501005384,7893603901



## నారావారి కుటుంబాన్ని.. మర్యాదపూర్వకంగా కలిసిన "కేకే చౌదరి" మరో చరిత్రను తిరగరాసిన "ఎన్డీఏ కూటమి" అంటున్న.. కేకే చౌదరి

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూన్ 10 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని చిట్వేలు మండలం తెలుగుదేశం మండల అధ్యక్షుడు మరియు తెలుగు యువత ఉపాధ్యక్షులు కేకే చౌదరి మర్యాదపూర్వకంగా అమరావతి ఉండవల్లిలో తన సొంత నివాసంలో నారా చంద్రబాబు నాయుడు వారిని, సతీమణి భువనేశ్వరి, తనయుడు నారా లోకేష్ ను, మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలను అందజేయడం జరిగినది.. కేకే చౌదరి మాట్లాడుతూ చరిత్రనే తిరగరాసిన ఎన్డీఏ కూటమి తిరిగిలేని మెజార్టీని తెచ్చిందని చెప్పుకొచ్చారు, ఈ ఘన విజయానికి తోడ్పడినటువంటి ప్రతి ఒక్క కార్యకర్తలకు, ప్రతి ఒక్క నాయకుడికి, ప్రతి ఒక్క శ్రేయోభిలాషి కి, మరియు ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను, అంటూ చెప్పుకొచ్చారు..




## బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసిన అడిగొప్పల టీడీపీ ,జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు

జనసముద్రంన్యూస్, జూన్ 10, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, దుర్గి మండలం. మండలంలోని అడిగొప్పల గ్రామంలో బస్టాండ్ సెంటర్ నందు సినీ హీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జన్మదినం సందర్భంగా టీడీపీ,జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కేక్ కటింగ్ చెయ్యటం జరిగింది. ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు మూఢావత్ వజ్రం నాయక్ ,అడిగొప్పల పెద్దబ్బాయి ,యాగంటి నరేష్ , చల్లా సాయి, బాలకృష్ణ మరియు అభిమానులు పాల్గొన్నారు.



## విజయపురి సౌత్ లో ఘనంగా జరిగిన బాలకృష్ణ పుట్టినరోజు వేడుకలు పాల్గొన్న టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు

జనసముద్రంన్యూస్, జూన్ 10, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల మండలం.విజయపురి సౌత్ లో నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచటం జరిగింది. ఈ కార్యక్రమంలో మాచర్ల మండల టిడిపి అధ్యక్షుడు నేరేటి వీరస్వామి యాదవ్ , నాగార్జున సాగర్ అధ్యక్షుడు వెంకటేశ్వర చౌదరి, పరమేశ్వరావు, సత్తిబాబు, అప్పలరాజు, అడేపు కోటయ్య తదితరులు పాల్గొన్నారు.




## నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా.. ప్రమాణస్వీకార ఆహ్వాన పత్రిక.

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూన్ 10 జన సముద్రం న్యూస్ ఆంధ్ర రాష్ట్ర నూతన సీఎంగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఈనెల 12న ప్రమాణస్వీకారం చేయనున్న విషయం తెలిసిందే. అయితే దానికి సంబంధించిన ఓ ఆహ్వాన పత్రిక సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అందులో.. ఈనెల 12న ఉదయం 11.27 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి సమీపంలోని కేసరపల్లి ఐటీ పార్క్ వద్ద సీఎంగా చంద్రబాబు ప్రమాణస్వీకారం చేయనున్నట్లు ఉంది. కాగా, ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు పలు రాష్ట్రాల సీఎంలు కూడా హాజరుకానున్నట్లు తెలుస్తోంది అంటూ చెప్పుకొస్తున్నారు.



## కారంపూడి టౌన్ లో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు

జనసముద్రంన్యూస్, జూన్ 10, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, కారంపూడి టౌన్.

10-06-2024 అనగా సోమవారం సినీ హీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జన్మదినం సందర్భంగా కారంపూడి తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కేక్ కటింగ్ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య కార్యదర్శి పంగులూరు పుల్లయ్య , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంగులూరు అంజయ్య , మండల అధ్యక్షులు ఉన్నం లక్ష్మీనారాయణ , పట్టణ అధ్యక్షులు కటికల బాలకృష్ణ , తండా మస్తాన్ జానీ , చప్పిడి రాము , గోళ్ళ సురేష్ యాదవ్ , నాగవరపు రాముడు , కాటంరెడ్డి నాగలక్ష్మి , మహంకాళి శీను , కృష్ణ , తోట నరసింహారావు, కాల పేరయ్య , బడిగొడుగుల లక్ష్మీనారాయణ, పలిశెట్టి రాఘవ , కాలే శివ , సయ్యద్ బాజీ మరియు టీడీపీ నందమూరి అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



# సర్కారు బడిలోన చదవాలిరా

## పాటను విడుదల చేసిన బిసి సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

(జనసముద్రం న్యూస్ సైదాపూర్ మండలం) రచయిత గాయకుడు అనపురం రమేశ్ గౌడ్ రాసిన సర్కారు బడిలోన చదవాలిరా అనే మోటివేషన్ పాటను బిసి సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మనపల్లెమస్తి యూట్యూబ్ చానల్ ఆదివారం రాత్రి హుస్నాబాద్ లో మంత్రి కార్యాలయంలో పోస్టర్,పాట ను విడుదల చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ రచయిత గాయకుడు అనపురం రమేశ్ గౌడ్ ను అభినందించారు.ఈ పాటను అనపురం రమేశ్ గౌడ్ రాసి పాడగాఫిమేల్ సింగర్ గా మంచాల నిఖిల పాడారు .మ్యూజిక్:విల్సన్ అందించగాడిఓపి సంతోష్ స్టార్ చేసినట్లు,అనంతరం బిసి సంక్షేమ నాయకులు మార్క అనిల్ గౌడ్ అనపురం రమేశ్ గౌడ్ ను శాలువాతో సన్మానించి నట్లు, పలువురు అనపురం రమేశ్ గౌడ్ ను అభినందించినట్లు అనపురం రమేశ్ గౌడ్ తెలిపారు. ఇక్కడ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కేడం లింగమూర్తి,కేతిరి లక్ష్మారెడ్డి, కర్ణకంటి మంజుల అనపురం శ్రీనివాస్,గడ్డం కనకయ్య ,సారయ్య,పిల్లి రమేశ్,రాజు ,వెన్నెల పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కవ్వంపల్లి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు టేకుల శ్రావణ్

జన సముద్రం న్యూస్ హుజూరాబాద్ జూన్ 10: కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాన కొండూర్ శాసనసభ్యులు డాక్టర్.కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదినాన్ని పురస్కరించుకుని హుజూరాబాద్ యూత్ కాంగ్రెస్ నాయకులు కవ్వంపల్లి గారిని కలిసి నోట్ బుక్స్ అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య వృత్తిలో ఉన్నతమైన వ్యక్తిత్వం కలిగి మానకొండూర్ నియోజకవర్గ ప్రజలకు ఎనలేని సేవలు అందించి ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశ్యంతో రాజకీయాల్లోకి వచ్చి నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా అనునిత్యం ప్రజలతో మమేకమై నేడు ఎమ్మెల్యే గా గెలిచి ప్రజల మన్ననలు పొంది అటు డాక్టర్ గా ఇటు ఎమ్మెల్యే గా సేవలనందిస్తున్నటువంటి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గారు ఇంకా ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం హరిబాబు, హరికృష్ణ,ఇప్పలపల్లి చంద్రశేఖర్, లంకదాసరి గంగరాజు, మంద భిక్షపతి, ముక్క మహేందర్ తదితరులు ఎమ్మెల్యే ని కలిసిన వారిలో ఉన్నారు.




## సర్కారు బడిలోన చదవాలిరా పాటను విడుదల చేసిన బిసి సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

జన సముద్రం న్యూస్ జూన్ 10: రచయిత గాయకుడు అనపురం రమేశ్ గౌడ్ రాసిన సర్కారు బడిలోన చదవాలిరా అనే మోటివేషన్ పాటను బిసి సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మనపల్లెమస్తి యూట్యూబ్ చానల్ ఆదివారం రాత్రి హుస్నాబాద్ లో మంత్రి కార్యాలయంలో పోస్టర్,పాట ను విడుదల చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ రచయిత గాయకుడు అనపురం రమేశ్ గౌడ్ ను అభినందించారు.ఈ పాటను అనపురం రమేశ్ గౌడ్ రాసి పాడగాఫిమేల్ సింగర్ గా మంచాల నిఖిల పాడారు.మ్యూజిక్:విల్సన్ అందించగాడిఓపి సంతోష్ స్టార్ చేసినట్లు,అనంతరం బిసి సంక్షేమ నాయకులు మార్క అనిల్ గౌడ్ అనపురం రమేశ్ గౌడ్ ను శాలువాతో సన్మానించినట్లు,పలువురు అనపురం రమేశ్ గౌడ్ ను అభినందించినట్లు అనపురం రమేశ్ గౌడ్ తెలిపారు.ఇక్కడ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కేడం లింగమూర్తి, కేతిరి లక్ష్మారెడ్డి,కర్ణకంటి మంజుల అనపురం శ్రీనివాస్,గడ్డం కనకయ్య, సారయ్య,పిల్లి రమేశ్,రాజు,వెన్నెల తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

### -భువనగిరి మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యులు ఆబెద్ అలీ



యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.10, భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి టౌన్:–ఉమ్మడి నల్లగొండ,వరంగల్,ఖమ్మం ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీగా గెలిచిన సందర్భంగా శు భాకాంక్షలు తెలుపుతూ ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిం చిన ప్రతి ఒక్క పట్టబద్రులకి భువనగిరి మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ ఆబెద్ అలీ ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుక పట్టపద్రుల చే ఎన్ను కోబడిన ప్రజా నాయకులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న విద్యార్థుల ఉద్యోగస్తుల, నిరుద్యోగుల సమస్యల మీద మీ గళాన్ని వినిపిస్తారని ఆశిస్తున్నామని తెలిపారు.

# ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యపరిచే కుట్రాలను ప్రతిఘటించండి

## ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా, వినతి పత్రం అందజేత




జన సముద్రం న్యూస్ జూన్ 10 మహబూబాద్ జిల్లా బయ్యారం మండలంలో ఉపాధి హామీ పథకానికి నిధులు కేటాయించకుండా, పథకాన్ని నిర్వీర్యపరిచే కుట్రలను ప్రతిఘటించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి మోకాళ్ళ మురళీకృష్ణ పిలుపునిచ్చారు. ఉపాధి హామీ కూలీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన దశల వారి ఆందోళన కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన అనంతరం ఎంపీడీఓ గారికి సమస్యలతో కూడిన వినతి పత్రం అందించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ....... 2005 లో ప్రారంభమైన ఈ ఉపాధి హామీ పథకం వంద రోజుల పాటు లక్షలాది కుటుంబాలకు ఉపాధిని, ఆదాయాన్ని కల్పిస్తుందని, కానీ వంద రోజుల పని ఆదాయం కుటుంబానికి సరిపోవడంలేదని, రోజులు పెంచాల్సిన అవసరం ఉందని వారు సూచించారు. ప్రతి ఏటా ఈ పాలకులు ఈ పథకానికి చాలినన్ని నిధులు కేటాయించ కుండా నిధుల కొరతతో చేసిన పని దినాలకు కూలి ఇవ్వడం లేదని వారు విమర్శించారు. గత రెండేళ్లలో 8 కోట్ల మందిని ఉపాధి హామీ పథకం నుండి తొలగించినట్లు ఇటీవల పౌర సమాజ సంఘాలు విడుదల చేసిన నివేదికలో వెల్లడైందని, ఈ పథకం అమలుకు ప్రత్యేకంగా




యంత్రాంగాన్ని కేటాయించలేదని, తక్షణమే యంత్రాంగాన్ని కేటాయించి పథకం సక్రమంగా అమలు జరపటానికి ప్రభుత్వం పూనుకోవాలని వారు డిమాండ్ చేశారు. కూలీల వేతనం రోజుకు 300 చెల్లించాలని చట్టంలో ఉన్నప్పటికీని 200 రూపాయలు కూలి కూడా ఇవ్వడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చేసిన పనికి కూలి డబ్బులు చెల్లించడంలో విపరీతంగా జాప్యం జరుగుతుందని, తక్షణమే పెండింగ్ కూలి డబ్బులు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఉపాధి హామీ మెట్లకు గౌరవ వేతనం ఇవ్వాలని, పని ప్రదేశంలో చట్టంలో పొందుపరిచిన విధంగా సౌకర్యాలు కల్పించాలని, అప్లై చేసుకున్న వారందరికీ వెంటనే జాబ్ కార్డులు మంజూరు చేయాలని, సామాజిక తనిఖీ పేరా రికవరీలకు స్వస్తి పలకాలని, సామాజిక తనిఖీ నుండి తొలగించాలని వారు డిమాండ్ చేశారు.ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయడం కోసం ప్రభుత్వం ఈ రకమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తుందని, తక్షణమే పైన పేర్కొన్న సమస్యలు పరిష్కరించకపోతే ఉపాధి కూలీల అందరి ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షుడు రామగిరి బిక్షం, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మైదాన మండల కార్యదర్శి మాదంశెట్టి నాగేశ్వరరావు, రైతు కూలీ సంఘం నాయకులు మేకపోతుల నాగేశ్వరరావు, బీరెడ్డి సంగన్న,ఏనుగుల మురళి, ధరావత్ మంగీలాల్, వీరబోయిన ఐలయ్య , రెడ్డిమల్ల విశ్వనాథం, గుండెబోయిన లింగమల్లు, గుగులోత్ హన్మ,ఊకే శేషు, కొదుమూరి నాగేశ్వరరావు, పి డి ఎస్ యు నాయకులు నేతకాని రాకేష్, సమ్మక్క,కమలమ్మ,సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

# చిల్లర రాజకీయాలు మానుకో పాడి కౌశిక్ రెడ్డి

## అవినీతి మచ్చ లేనటువంటి పొన్నం ప్రభాకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి హుజురాబాద్ ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాల్సిందే

ఎల్కతుర్తి జూన్ 10 జన సముద్రం న్యూస్‌హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో జరిగినటువంటి ధర్నా కార్యక్రమంలో.. కదం తొక్కిన మహిళ లోకం అవినీతి మచ్చ లేనటువంటి రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేసి రాజకీయంగా చిన్నపిల్లల మనస్తత్వంగా ఏదో చేద్దామని మనిషిపై నిందలు మోపి మచ్చ తెచ్చే కార్యక్రమానికి సిద్ధపడుతున్నటువంటి హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దమ్ముంటే నిజానిజాలతో పాటుగా ఆధారాలతో చూపించాలి తప్ప మనిషి మీద నిందలు వేసే కార్యక్రమాన్ని చేపడితే మాత్రము తీవ్ర పరిణామాలు ఎదుర్కొల్సి వస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి డిమాండ్ చేశారు.. పాడి కౌశిక్ రెడ్డి గత ఎన్నికలలో ఓడిపోతామని బ్రహ్మతో భార్యను తన పిల్లలను బహిరంగంగా గెలిపించకపోతే చనిపోతామని బ్లాక్మెయిల్ రాజకీయాలు చేసినటువంటి పాడి కౌశిక్ రెడ్డి అవినీతి లేనటువంటి మంత్రిపై అనుచితిగా వ్యాఖ్యలు చేసినట్టుగా కాదని.. దమ్ముంటే ఆధారాలతో చూపెట్టాలని.. చిన్నపిల్లల మనస్పత్తంగా ప్రవర్తించినట్లయితే తీవ్ర పరిణామాలు ఎదుర్కొల్సి వస్తుందని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి తో పాటుగా మాజీ



అధ్యక్షులు సుకినే సంతాజి సింగిల్ విండో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు సొసైటీ డైరెక్టర్ ముప్పు మహేందర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులుహింగే శ్రీకాంత్ యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంబాల శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శనిగరపు. వెంకటేష్ యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు అంబాల స్వామి.. ఎల్కతుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్ శనగరపు సాహూ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు




## బడిబాటలో విస్తృత ప్రచారం

జన సముద్రం న్యూస్ సైదా పూర్ జూన్ 10:

రిపోర్టర్ సతీష్ పల్లె సైదాపూర్: ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమంలో భాగంగా ఉపాద్యాయులు విస్తృత ప్రచారం చేస్తున్నారు. మండల కేంద్రంలోని వెన్కేపల్లి ఉన్నత పాఠశాల ఉపాద్యాయులు మండలంలోని సైదాపూర్, వెన్కేపల్లి, జాగిరిపల్లి, గర్రెపల్లి, ఘనపూర్, బొత్తలపల్లి, రామచంద్రాపూర్ ,కురుమపల్లి గ్రామాలలో ఇంటింటా తిరుగుతూ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అవగాహన కల్పిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన ఉచిత విద్యతో పాటు, డిజిటల్ విద్యాబోధన, అత్యాధునిక సౌకర్యాలు, ఉచిత పుస్తకాలు, సన్నబియ్యంతో నాణ్యమైన ఉచిత మధ్యాహ్న బిజనంతో పాటు యునిఫాం ఇస్తున్నట్లు ఉపాద్యాయులు చెబుతున్నారు. ఈ విద్యాసంవత్సరం వెన్కేపల్లి పాఠశాలలో10వ తరగతిలో 100/- శాతం ఉత్తీర్ణత సాధించినట్లు వివరించారు.మానసిక ఉల్లాసం పంచే ఆహ్లాదకర విశాల మైదానంలో క్రీడా నైపుణ్య శిక్షణ, సృజనాత్మకతను వెలికితీసేందుకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు, జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులను తీర్చిదిద్దిన వె న్కే పల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పెరుగు దేవేందర్ రెడ్డి కోరారు. ఈ బడిబాట కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయులు పాల్గొన్నారు.




## బండి సంజయ్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన బూర నర్సయ్య గౌడ్

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.10,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్.బండి సంజయ్ కుమార్ కేంద్రమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ బందరపు లింగస్వామి,ఏసి రెడ్డి రాజశేఖర్ రెడ్డి,గోనేటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి రశీదులో విషయము ఎక్కడ ?

## పెద్దపల్లి జిల్లా ప్రజావాణి రశీదు ఇచ్చే సిబ్బంది పనితీరు

## దరఖాస్తులోని సమస్యను రశీదులో వ్రాయడం లేదంటున్న ఫిర్యాదుదారులు




జనసముద్రం : జూన్ 10 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం రోజు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని దరఖాస్తుదారులు సమస్యలపై దరఖాస్తు చేశారు. ప్రజా సమస్యలపై నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం రోజు పలు సమస్యల పై ఫిర్యాదు చేసిన ఫిర్యాదుదారులకు ఇచ్చే రసీదులో విషయము అనే కాలములో సమస్యను వ్రాయడం లేదని దరఖాస్తుదారుల నుండి ఆరోపణలు వస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో ఇలాంటి సమస్యలు వస్తే ఎలా అని ఫిర్యాదుదారులు వాపోతున్నారు. జిల్లా నలుమూలల నుండి ఎంతో దూరం నుండి వస్తే ప్రజావాణి రసీదులో ఇలా పూర్తిగా నింపకుండా ఇవ్వడమేంటని ఫిర్యాదుదారులు ప్రజావాణి రశీదులు ఇచ్చే ఆపరేటర్ల నిర్లక్ష్యాన్ని చెప్పకనే చెబుతున్నారు. ఇకనైనా మళ్లీ నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాల్లో ఇలాంటివి జరగకుండా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ చూడాలని దరఖాస్తుదారులు కోరుకుంటున్నారు.



## బిఆర్ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేత

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.10,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి బిఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ తరపున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారు తలపెట్టిన 6 గ్యారంటీల పథకమునకు సంబంధించి గతంలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగినది.కానీ గృహజ్యోతి మరియు మహాలక్ష్మి పథకాల నిమిత్తం ప్రభుత్వం కొంతమంది అప్లికేషన్లను ఆన్లైన్ చేయటం కొరకు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది.అదేవిధంగా ఆన్లైన్ కౌంటర్లను మున్సిపల్ కార్యాలయంలో మరియు పాత మున్సిపల్ కార్యాలయంలో కౌంటర్లు ఏర్పాటు చేసి ఆన్లైన్ చేసి లబ్ధిదారులకు న్యాయం చేయవలసిందిగా విజ్ఞప్తి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్,బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ తాడూరు బిక్షపతి,గుండబోయిన సురేష్ యాదవ్,సిరిపంగా సుభాష్,హరికిషన్ తదితరులు పాల్గొనడం జరిగింది



# భక్తి పర్వానికి శ్రీకారం

మంచు విష్ణు టైటిల్ పాత్రలో భక్తిరస ప్రధానంగా రూపొందుతున్న చిత్రం 'కన్నప్ప'. ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకుడు. ఈ సినిమాలో మోహన్‌లాల్, శరత్‌కుమార్, అక్షయ్‌కుమార్, మోహన్‌బాబు, ప్రభాస్ వంటి అగ్ర తారలు భాగం కావడంతో పాన్ ఇండియా స్థాయిలో ఆసక్తినిరేకెత్తిస్తున్నది. ఈ చిత్ర టీజర్‌ను ప్రతిష్టాత్మక కేన్స్ ఫిల్మ్‌ఫెస్టివల్‌లో ప్రదర్శించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ చిత్ర టీజర్‌ను ఈ నెల 14న విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ సందర్భంగా విడుదల చేసిన కొత్త పోస్టర్ ఇంట్రెస్టింగ్‌గా ఉంది. ఇందులో హీరో మంచు విష్ణు గుర్రం మీద స్వారీ చేస్తూ కనిపిస్తున్నాడు. శ్రీకాళహస్తి స్థలపురాణం ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. అవా ఎంటర్‌టైన్‌మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ పతాకాలపై మోహన్‌బాబు నిర్మిస్తున్నారు. త్వరలో ప్రేక్షకుల ముందుకురానుంది.

# అతనే పర్‌ఫెక్ట్‌మ్యాన్!




ఈ ఏడాది మార్చిలో చిరకాల స్నేహితుడు మాథిస్‌బోను పెళ్లాడింది పంజాబీ భామ తాప్సీ. కొద్దిమంది కుటుంబ సన్నిహితుల సమక్షంలో రాజస్థాన్ ఉదయ్‌పూర్‌లో వారి వివాహం జరిగింది. తన పెళ్లి గురించి ఇప్పటివరకు ఎలాంటి విశేషాలను పంచుకోలేదు తాప్సీ. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో వివాహంతో పాటు తన భర్త మాథిస్‌బో గురించి ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది. కాలేజీ రోజుల నుంచి తాను కొంతమంది అబ్బాయిలతో డేటింగ్ చేశానని, అయితే మాథిస్‌బోలో తాను పర్‌ఫెక్ట్‌మ్యాన్‌ను చూశానని తాప్సీ పేర్కొంది. 'మాది ఒక్కరోజులో చిగురించిన ప్రేమకాదు. ఒకరినొకరు అర్థం చేసుకోవడానికి చాలా సమయం పట్టింది. మాథిస్‌తో చేసిన ప్రయాణంలో నేను చాలా సెక్యూర్డ్‌గా ఫీలయ్యాను. అతను బ్యాడ్మింటన్ ప్లేయర్ కాబట్టి ఎప్పుడూ పాజిటివ్ దృక్పథంతో కనిపించేవాడు. సవాళ్లను స్వీకరించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండే మనస్తత్వం అతనిది. ఈ లక్షణాలు నచ్చే అతన్ని పెళ్లాడాను' అని తాప్సీ చెప్పుకొచ్చింది. భిన్న దేశాలకు చెందిన ఇద్దరి మధ్య సాంస్కృతికంగా భేదాలు ఉన్నప్పటికీ..మాథిస్‌కు భారతీయ సంప్రదాయాలపై మంచి అవగాహన ఉందని తాప్సీ పేర్కొంది.

# మ్యాసీవ్ మట్కా

యువహీరో వరుణ్‌తేజ్ నటిస్తున్న మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మట్కా'. 'పలాస' చిత్రంతో దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్న కరుణకుమార్ ఈ చిత్రానికి దర్శకుడు. రజనీ తాళ్లూరి, డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల నిర్మాతలు. హై బడ్జెట్‌తో, అత్యున్నత సాంకేతిక విలువలతో తెరకెక్కుతున్న ఈ సినిమా కొత్త షెడ్యూల్ ఈ నెల 19 నుంచి మొదలుకానుంది. ఇందుకోసం హైదరాబాద్ ఆర్‌ఎఫ్‌సీలో మ్యాసీవ్ సెట్‌ను మేకర్స్ నిర్మించారు. నటుడిగా వరుణ్ కెరీర్‌లో ఈ సినిమా ఓ చాలెంజింగ్ మూవీ ఇదని, ఇందులో ఆయన నాలుగు డిఫరెంట్ గెటప్పుల్లో కనిపించనున్నారని మేకర్స్ తెలిపారు. దేశాన్ని కదిలించిన ఓ యథార్థ సంఘటన ఆధారంగా డిఫరెంట్ టైమ్స్‌లో సెట్ చేయబడిన కథ ఇదని, త్వరలో మరిన్ని వివరాలతో మీ ముందుకొస్తామని మేకర్స్ తెలిపారు. నోరా ఫతేహీ, మీనాక్షి చౌదరి కథానాయికలుగా నటిస్తున్న ఈ పాన్ ఇండియా సినిమాలో నవీన్‌చంద్ర, అజయ్‌ఘోష్, కన్నడ కిశోర్, రవీంద్రవిజయ్, పి.రవిశంకర్ ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: ఏ.కిశోర్‌కుమార్, సంగీతం: జీవీ ప్రకాశ్‌కుమార్, నిర్మాణం: వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్‌ఆర్‌టీ





# తండేల్ ప్రేమ ముచ్చట్లు

బతుకుతెరువుకోసం సముద్రం పైకెళ్లి శత్రుదేశానికి చిక్కిన ఓ భర్త పోరాటం. పెనిమిటిని దక్కించుకోటానికి నిండుచూలాలైన భార్య సొంత దేశంలో పడే ఆరాటం.. వెరసి 'తండేల్'. ఆర్ద్రతతో నిండిన ఈ పరిపూర్ణప్రేమకథకు నాగచైతన్య, సాయిపల్లవి నాయకా, నాయికలు. చందు మొండేటి దర్శకత్వంలో గీతా ఆర్ట్స్ పతాకంపై బన్నీ వాసు నిర్మిస్తున్న ఈ చిత్రంపై ప్రారంభం నుంచి అంచనాలు అంబర స్థాయిలోనే ఉన్నాయి. ఈ చిత్రం షూటింగ్ ఇప్పటికే చాలా వరకూ పూర్తయింది. తాజా షెడ్యూల్ హైదరాబాద్ ఆర్‌ఎఫ్‌సీలో ఈ నెల 10 నుంచి మొదలుకానుందని సమాచారం. ఈ షెడ్యూల్‌లో నాగచైతన్య, సాయిపల్లవిలపై ప్రేమ సన్నివేశాలను చిత్రీకరించనున్నారట దర్శకుడు చందు మొండేటి. నాగచైతన్య ఇందులో మత్స్యకారుడిగా నటిస్తున్న విషయం తెలిసిందే. అత్యున్నత సాంకేతిక విలువలతో తెరకెక్కుతున్న యథార్థగాథ ఇదని దర్శక, నిర్మాతలు చెబుతున్నారు. ఈ చిత్రానికి కెమెరా: షామ్‌దత్, సంగీతం: దేవిశ్రీ ప్రసాద్, సమర్పణ: అల్లు అరవింద్.

# బరువు పెరిగే పనిలో బిజీబిజీ



వయసు 50కి చేరువ అవుతున్నా యంగ్‌స్టర్‌లాగే అనిపిస్తుంటారు మహేశ్‌బాబు. పాత్రకు తగ్గట్టుగా మేకోవర్ అవ్వడంలో మహేశ్ సిద్ధహస్తుడు. సినిమా సినిమాకూ ఆయనలో కచ్చితమైన డిఫరెన్స్ కనిపిస్తుంటుంది. తాజాగా ఆయన ఎస్.ఎస్.రాజమౌళి సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో మహేశ్ పాత్ర ఆంజనేయుడ్ని స్ఫూర్తిగా తీసుకొని డిజైన్ చేశారట. అందుకే దృఢకాయుడిగా మారే పనిలో బిజీగా ఉన్నారట మహేశ్‌బాబు. ఎప్పుడూ తన బరువును అస్సలు పెరగనివ్వని మహేశ్.. ఈ సినిమాకోసం తొలిసారి బరువు పెరిగే పనిలో పడ్డారట. పాత్రకోసం బరువు పెరగాలి. ముఖ్యంగా దృఢంగా మారాలి అని రాజమౌళి సూచించడంతో దానికోసం శ్రమిస్తున్నారట మహేశ్. బరువు పెంచే ఆహారాన్ని తీసుకుంటూ, ఊబకాయం రాకుండా, బలిష్టమైన కండరాలతో, కట్స్‌తో.. ఎయిట్‌ప్యాక్ వచ్చేలా శ్రమిస్తున్నారట మహేశ్. ఇందుకోసం హాలీవుడ్‌కి చెందిన ఓ ప్రత్యేక ట్రైనర్‌ని కూడా ఏర్పాటు చేసుకున్నారట. రెండు భాగాలుగా అత్యంతభారీ వ్యయంతో రూపొందుతోన్న ఈ సినిమాకు నిర్మాత కె.ఎల్.నారాయణ కాగా, ఆయనతోపాటు ఓ హాలీవుడ్ సంస్థ కూడా నిర్మాణంలో భాగం కానున్నదని సమాచారం. ఇప్పటికే కథ ఓ కొలిక్కి వచ్చిందట. ప్రస్తుతం ప్రీప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఈ సినిమా షూటింగ్ సెప్టెంబర్ నుంచి మొదలుకానుందని తెలుస్తున్నది.



# అశ్వత్థామ ఆగమనం

దేశవ్యాప్తంగా ఉన్న సినీప్రియులందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా 'కల్కి 2898ఏడీ'. మోస్ట్ ఎవైటెడ్ అప్‌కమింగ్ ఫిక్షన్ ఎపిక్‌గా రూపొందుతోన్న ఈ చిత్రంపై అంచనాలు ఆకాశంలో ఉన్నాయి. ప్రభాస్ హీరోగా, అమితాబ్, కమల్‌హాసన్, దీపిక పదుకొనే, దిషా పటానీ కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి నాగ్ అశ్విన్ దర్శకుడు. ప్రతిష్టాత్మక వైజయంతీ మూవీస్ పతాకంపై సి.అశ్వినీదత్ నిర్మిస్తున్న ఈ పాన్ ఇండియా సినిమా ఈ నెల 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. అందుకే కొన్ని నెలల క్రితమే ఈ సినిమా ప్రమోషన్స్‌ని మేకర్స్ షురూ చేశారు. అందులో భాగంగా ఈ శుక్రవారం.. యుద్ధభూమి మధ్య నిలబడి, అస్త్రాన్ని చేబూని, నుదిటిపై దివ్య రత్నంతో, యుద్ధానికి సిద్ధంగా ఉన్న ద్రోణసుతుడైన అశ్వత్థామగా అమితాబ్ న్యూలుక్‌ని రివీల్ చేశారు. ఆయన వెనుక ఓ పెద్ద వెహికల్‌తోపాటు కొంతమంది వ్యక్తులు అచేతనులై పడివుండటం గమనించవచ్చు. ఇందులోని అమితాబ్ నటించిన అశ్వత్థామ పాత్రను మధ్యప్రదేశ్‌లోని నెమావార్, నర్మదా ఘాట్ వద్ద భారీ ప్రొజక్షన్ ద్వారా మేకర్స్ లాంచ్ చేయడం విశేషం. ఇక్కడే ఆయన గెటప్‌ను లాంచ్ చేయడానికి ఓ కారణం ఉందని, నర్మదా మైదానంలో ఇప్పటికీ అశ్వత్థామ నడుస్తాడని చాలామంది నమ్మకమని, అందుకే ఇక్కడ లాంచ్ చేయడం జరిగిందని మేకర్స్ తెలిపారు.